RNI NO. TELTEL/2022/83470
●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి


8లో

## తప్పి పోయిన విద్యార్థుల ఆచూకీలభ్యం..!


2లో

## దేశ అభివృద్ధి కోసమే జమిలి ఎన్నికలు

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :03 | గురువారం 19 సెప్టెంబర్ 2024 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



# జమిలికి గ్రీన్ సిగ్నల్

జమిలి ఎన్నికల దిశగా కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. పార్లమెంటు నుంచి పంచాయతీ వరకు అన్ని ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించాలని సూచిస్తూ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సమర్పించిన నివేదికకు ఆమోదముద్ర వేసింది.

- కోవింద్ కమిటీ నివేదికకు కేంద్రం ఆమోదం
- ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనే అమలు
- ఏకాభిప్రాయ చర్చల తర్వాత బిల్లు: మంత్రి వైష్ణవ్
- ఏకకాల ఎన్నికలను తప్పుబట్టిన విపక్షాలు
- రబీలో ఎరువుల రాయితీకి రూ.24,475 కోట్లు
- ముంబయిలో జాతీయ నైపుణ్య కేంద్రం
- చంద్రయాన్-4కు గ్రీన్ సిగ్నల్
- కీలక నిర్ణయాలకు కేంద్ర క్యాబినెట్ సమ్మతి

**దిల్లీ,మనసాక్షి:** జమిలి ఎన్నికల దిశగా కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. పార్లమెంటు నుంచి పంచాయతీ వరకు అన్ని ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించాలని సూచిస్తూ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సమర్పించిన నివేదికకు ఆమోదముద్ర వేసింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశం ఏకగ్రీవంగా ఈ కీలక నిర్ణయం తీసుకొంది. ఏకాభిప్రాయ సాధన ద్వారా ప్రస్తుత ప్రభుత్వ పరిపాలన కాలంలోనే ఈ నిర్ణయాన్ని అమలు చేయబోతున్నట్లు కేంద్ర సమాచార- ప్రసారశాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. తొలిదశలో పార్లమెంటు-అసెంబ్లీ ఎన్నికలను, అవి పూర్తయిన వంద రోజుల్లో రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్న కమిటీ సిఫార్సుల ప్రకారం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేయనుంది. ఈ విధానం అమల్లోకి వచ్చాక దేశవ్యాప్తంగా అన్ని ఎన్నికలకూ ఒకే ఓటరు జాబితాను ఉపయోగిస్తారు.

**దేశవ్యాప్తంగా చర్చిస్తాం**

దేశవ్యాప్తంగా 1951 నుంచి 1967 వరకు అన్ని ఎన్నికలూ ఏకకాలంలో నడిచాయి. ఆ తర్వాత ఇందులో మార్పులు చోటుచేసుకున్నాయి. అసెంబ్లీలు, పార్లమెంటుకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం మేలని 1999లో లా కమిషన్ పేర్కొంది. 2015లో పార్లమెంటరీ కమిటీ కూడా అదే విషయాన్ని సిఫార్సు చేసింది. ఆ అంశానికి దేశవ్యాప్తంగా విస్తృత మద్దతు లభించింది. కేంద్ర కేబినెట్ ఏకగ్రీవంగా నివేదికలోని సిఫార్సులను ఆమోదించింది" అని వైష్ణవ్ వెల్లడించారు. రాజకీయపార్టీల్లో అత్యధికం ఈ విధానానికి మద్దతు పలికినట్లు చెప్పారు. ఈ విధానం మన ప్రజాస్వామ్యాన్ని, కేంద్ర-రాష్ట్ర సంబంధాలను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. న్యాయప్రక్రియ అంతా పూర్తయితేనే కానీ మిగతా 2లో

## ఆచరణాత్మకం కాదు: ఖర్గే



జమిలి ఎన్నికల ప్రతిపాదనను కాంగ్రెస్ సహా 15 పార్టీలు వ్యతిరేకించాయి. ఈ ప్రతిపాదన ఆచరణాత్మకమైనది కాదని కాంగ్రెస్ పేర్కొంది. పార్టీ అధినేత మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ- ఇది ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమనీ, దీనిని వారు అంగీకరించబోరు అని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నప్పుడు వాస్తవ సమస్యల నుంచి దృష్టి మరల్చడానికి భాజపా ఇలాంటి వాటిని తెరపైకి తెస్తోందని ఆరోపించారు. తమ పార్టీ జమిలి ఎన్నికలకు మద్దతు ఇవ్వడం లేదని తెలిపారు. ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఎన్నికలు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు.



## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం
- ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తాం
- మహిళలు, పెట్టుబడి దారులకు ప్రోత్సాహం
- ట్రిలియన్ డాలర్ల ఎకానమీ కోసం కృషి
- స్కిల్ వర్సిటీ ద్వారా యువతకు శిక్షణ
- ఎంఎస్ఎంఈ పాలసీ-2024 ఆవిష్కరణలో సిఎం రేవంత్

"దళితులు, గిరిజనలు, మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం బాగుపడినట్లు. ప్రభుత్వ పాఠశాలలను కూడా ఎంతో మెరుగుపరుస్తున్నాం"

2లో



## కాంగ్రెస్ ఖాతాలో కెసిఆర్ పాలనలో అభివృద్ధి

### గొప్పలు చెప్పకోవడం శోచనీయమన్న హరీష్ రావు

హైదరాబాద్:,మనసాక్షి: కేసీఆర్ పాలనలో ఎంఎస్ఎంఈల అభివృద్ధి, భారాస సాధించిన విజయాలను.. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఖాతాల్లో వేసుకుంటూ గొప్పలు చెప్పుకోవడం శోచనీయమని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు 'ఎక్స్' వేదికగా విమర్శించారు. కేసీఆర్ పాలనలో ఎంఎస్ఎంఈలు ఎంతో అభివృద్ధి చెంది దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఎంఎస్ఎంఈలు మూతపడ్డా.. తెలంగాణ రాష్ట్రంలో అనుసరించిన ఐపాస్ లాంటి విధానాలు ఎంఎస్ఎంఈలను దృఢంగా నిలిపాయని గుర్తు చేశారు. పెట్టుబడుల్లో 115 శాతం పెరుగుదలతో దేశంలో అగ్రగామిగా నిలవడంతో పాటు, ఉద్యోగాల కల్పనలో రాష్ట్రం 20 శాతం వృద్ధిరేటు సాధించిందని గుర్తు చేశారు. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు 30 శాతం ఉద్యోగ అవకాశాలు లభించాయని స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఈ రంగంలో స్థిరమైన వృద్ధి నమోదు చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం భారాస పాలనలో సాధించిన ఘనతను వారి ఖాతాలో వేసుకుంటూ గొప్పలు చెప్పుకొంటోందని విమర్శించారు. ఎంఎస్ఎంఈల అభివృద్ధికి చేసిన కృషి, భవిష్యత్తు కార్యాచరణ ఏంటో చెప్పకుండా గత ప్రభుత్వ విజయాలతో కాలం గడపడం శోచనీయమని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.



## నల్గొండ బీ ఆర్ ఎస్ ఆఫీస్ కూల్చివేతకు ఆదేశాలు..!

2లో

## నల్లగొండను బంగారు కొండను చేయడమే లక్ష్యం



మిర్యాలగూడలో రూ. 180 కోట్లతో నాలుగు అండర్ పాస్ ల నిర్మాణం..

భూమి పూజ చేసిన రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

2లో



# నల్గొండ బీ ఆర్ ఎస్ ఆఫీస్ కూల్చివేతకు ఆదేశాలు..!

**మన సాక్షి , సెప్టెంబర్ 18 నల్గొండ :**

బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. నల్లగొండ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయాన్ని కూల్చివేసేందుకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అందుకోసం 15 రోజుల గడువు కూడా విధించింది. వివరాల ప్రకారం.. నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ ఆఫీసును అక్రమంగా, అనుమతి లేకుండా నిర్మించారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించిన విషయం తెలిసిందే. ప్రభుత్వ భూమిలో.. ఎలాంటి అనుమతులు లేకుండా ఈ కార్యాలయాన్ని నిర్మించారని, అక్రమ కట్టడాన్ని కూల్చేయాలంటూ మున్సిపల్ శాఖ అధికారులను సైతం మంత్రి వెంకట్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు మున్సిపల్ అధికారులు పార్టీ కార్యాలయాన్ని కూల్చివేసేందుకు సిద్ధమయ్యారు. దాంతో బీఆర్ఎస్ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు.తమ పార్టీ కార్యాలయాన్ని రెగ్యులర్ చేసే విధంగా మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను పరిశీలించిన కోర్టు.. పార్టీ కార్యాలయం కట్టిన తర్వాత ఏ రకంగా అనుమతి ఇస్తారని ప్రశ్నించింది. నిర్మాణం చేపట్టక ముందే అనుమతి తీసుకోవాల్సింది కానీ.. నిర్మాణం చేసిన తర్వాత ఎలా అనుమతి ఇస్తారంటూ హైకోర్టు ప్రశ్నించింది. 15 రోజుల్లో పార్టీ కార్యాలయాన్ని కూలగొట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించింది. అంతే కాకుండా ఒక లక్ష రూపాయల పరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీని హైకోర్టు ఆదేశించింది.




# జమిలికి గ్రీన్ సిగ్నల్

ఈ విధానం ఎప్పటినుంచి అమల్లోకి వస్తుందో చెప్పలేమన్నారు. (2029 నుంచి లోక్‌సభ, శాసనసభలు, స్థానిక సంస్థలకు ఏకకాలంలో ఎన్నికలు జరపడానికిబీ ఒకవేళ ఎవరికీ స్పష్టమైన ఆధిక్యం రాకపోతే ఐక్యత ప్రభుత్వ ఏర్పాటుకు లా కమిషన్ సిఫార్సు చేస్తుందని సంబంధిత వర్గాల సమాచారం) ఎన్నికలకు ముందే చెప్పాం

జమిలి ఎన్నికల గురించి 2024 ఎన్నికలకు ముందే కేంద్ర ప్రభుత్వం మాట్లాడిందని వైష్ణవ్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 2047కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టేందుకు ఏం అవసరమో కేంద్రం అది చేస్తుందన్నారు. ఆ దిశలో తీసుకున్న పెద్ద నిర్ణయాల్లో ఇది ఒకటి అని అభివర్ణించారు. సర్వసమ్మతి సాధించిన తర్వాత దీనికి అవసరమైన చట్టాలు తీసుకొస్తామన్నారు. సంప్రదింపుల ప్రక్రియను ప్రభుత్వం గౌరవిస్తుందని చెప్పారు. ఉన్నతస్థాయి కమిటీ సంప్రదింపుల ప్రక్రియ చేపట్టినప్పుడు దేశంలో 80% మంది ఈ విధానానికి సానుకూలత వ్యక్తంచేసినట్లు చెప్పారు. అప్పట్లో వ్యతిరేకించిన పార్టీలు తమ వైఖరిని మార్చుకునేలా వాటిపై ఇప్పుడు ఒత్తిడి వచ్చే అవకాశం ఉందన్నారు. చంద్రుడిపై నుంచి మట్టి, శిలలువీనస్ ఆర్బిటర్ మిషన్, గగన్‌యాన్,



చంద్రయాన్-4 మిషన్ల విస్తరణకు కూడా కేబినెట్ ఆమోదించిందని వైష్ణవ్ తెలిపారు. రూ.2,104 కోట్లతో చేపట్టే చంద్రయాన్-4 ద్వారా 2040 నాటికి చంద్రునిపైకి మన వ్యోమగాములను పంపించి అక్కడి మట్టిని, శిలలను భూమిపైకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. భూమి దిగువ కక్ష్యలో 30 టన్నుల పేలోడ్‌లను ఉంచేలా 'తదుపరి తరం లాంచ్ వెహికల్' (ఎన్‌జీఎల్‌వీ) వినియోగానికి రూ.8,240 కోట్లు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. వీనస్ ఆర్బిటర్ మిషన్ ద్వారా శుక్ర గ్రహాన్ని అధ్యయనం చేయనున్నారు. దీని కోసం కేబినెట్ రూ.1,236 కోట్లు కేటాయించింది.

రైతన్నకు మద్దతు గిరిజన గ్రామాల అభివృద్ధికి రూ.79,156 కోట్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. రైతుల ఆదాయాన్ని పెంచడం సహా, పప్పులు, నూనెగింజల సాగును పెంచేందుకు రూ.35,000 కోట్లతో రూపొందించిన పీఎం-ఆశా పథకానికి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఈ ఏడాది రబీ సీజన్‌కు ఫాస్పేట్, పొటాషియం ఎరువులపై రూ.24,474 కోట్ల రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. బయోటెక్నాలజీ రంగంలో పరిశోధన-అభివృద్ధి పనులకు ఉద్దేశించిన బయో-రైడ్ పథకానికి 15వ ఆర్థిక సంఘం కాలంలో రూ.9,197 కోట్లు కేటాయించింది.

ఐఐటీలు, ఐఐఎంల తరహాలో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (ఏవీజీసీ-ఎక్స్‌ఆర్) రంగంలో జాతీయ నైపుణ్య కేంద్రాన్ని ముంబయిలో ఏర్పాటు చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫిక్కీ, సీఐఐ ఈ విషయంలో ప్రభుత్వంలో భాగస్వామ్యం పంచుకుంటాయి.

**ప్రజాస్వామ్యం మరింత ఉజ్వలం**

జాతీయ, రాష్ట్రస్థాయి ఎన్నికల్ని ఏకకాలంలో నిర్వహించాలనే ప్రతిపాదనను క్యాబినెట్ ఆమోదించడం ఓ ముఖ్యమైన ముందడుగు. భారత ప్రజాస్వామ్యాన్ని మరింత ఉజ్వలభరితంగా, భాగస్వామ్యయుతంగా తీర్చిదిద్దడానికి ఇదెంతో కీలకం. అనేక వర్గాలతో చర్చించి నివేదిక రూపొందించిన రాంనాథ్ కోవింద్‌కు అభినందనలు.

ప్రధాని నరేంద్ర మోదీ

సంప్రదింపులు ముగిశాక బిల్లు

జమిలి ఎన్నికలపై


ఏకాభిప్రాయ సాధన కోసం కేంద్రం దేశవ్యాప్త చర్చల ప్రక్రియను

మొదలుపెట్టనుంది. ఈ విధాన నిర్ణయాన్ని అమల్లోకి తీసుకురావడానికి అవసరమైన కసరత్తును పూర్తిచేయడానికి ఒక బృందాన్ని నియమించనుంది. సంప్రదింపులు ముగిశాక పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడతాం.

# దేశ అభివృద్ధి కోసమే జమిలి ఎన్నికలు

హైదరాబాద్: దేశ అభివృద్ధి కోసమే జమిలి ఎన్నికలని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ బుధవారం( సెప్టెంబర్18) ఆమోదం తెలిపిన సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.'జమిలితో సమయం, డబ్బు రెండూ ఆదా అవుతాయి. దేశంలో నిత్యం ఏదో ఎన్నికలు జరుగుతున్నాయి. దీంతో దేశ అభివృద్ధికి కొంత ఆటంకం ఏర్పడుతోంది. దేశ అభ్యున్నతి కోసం తీసుకున్న నిర్ణయాలు కొంత మందికి నచ్చవు.జమిలి ఎన్నికలు అమల్లోకి రావడానికి కొంత సమయం పడుతుంది.పార్లమెంట్‌లో జమిలి బిల్లు ప్రవేశ పెడతారు. అప్పుడు అందరికీ మాట్లాడే అవకాశం వస్తుంది.ప్రతిపక్షాలకు ఏదైనా అభ్యంతరం ఉంటే పార్లమెంట్‌లో జరిగే చర్చలో చెప్పొచ్చు'అని మహేశ్వర్‌రెడ్డి అన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం



**హైదరాబాద్:** కాంగ్రెస్ సర్కార్ పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలను అందజేస్తోం దని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఎంఎస్ఎంఈ పాలసీ-2024 ను ఆవిష్కరించాం. కరోనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా చాలా మార్పులు వచ్చాయి.చైనాతో పాటు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టాని వ్యాపార వేత్తలు భావిస్తున్నారు.తెలంగాణ వడ్డించిన విస్తరి లాంటిది. పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు చైనా తర్వాత తెలంగాణానే బెస్ట్ ప్లేస్ అన్నారు.

తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేందుకే ఎంఎస్ ఎంఈ పాలసీని తీసుకొచ్చామన్నారు. పరిశ్రమల కోసమే యంగ్ ఇండియా స్కిల్ యూని వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్కిల్ యూనివర్సిటీ లో పరిశ్రమలకు ఉపయోగపడే కోర్సులు పెడతామన్నారు. తద్వారా గ్రామాల్లో ఉండే యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి . ప్రతియేటా లక్ష మంది ఇంజనీరు బయటకు వస్తున్నారు.. ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు ఉపయోగపడేలా చేస్తామ న్నారు. దేశ ఆర్థికస్థితి దెబ్బతిన్న కాలంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు దూరదృష్టితో ఆలోచించారు. పారిశ్రామిక విధానంలో సరళీకృత విధానాలు తీసుకొచ్చి ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారు. ప్రపంచంతో పోటీ పడేలా విధి విధానాలు రూపొందించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేశారు. ఆయనకు నా అభినందనలు. పాలసీ డాక్యుమెంట్ లేకుండా ఏ రాష్ట్రం అభివృద్ధి సాధించదు. అందుకే తాజా పాలసీని ప్రభుత్వం తీసుకొచ్చింది. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. ప్రభుత్వం అనేది నిరంతర పక్రియ.. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజకీయాలు లేవని రేవంత స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోంది. మంచి పనులు ఎవరు చేసినా వాటిని కొనసాగిస్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలపై చర్యలు తీసుకునే విషయంలో వెనకాడబోం. ప్రస్తుతం చదివిన చదువుకు, పారిశ్రామిక అవసరాలకు మధ్య అంతరం ఏర్పడింది. అందుకే రాష్ట్రంలోని 65 ఐటీఐలను అధునాతన టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం.

# ముగ్గురు గురుకుల విద్యార్థులు మిస్సింగ్

## అయ్యా మా పిల్లలను కనిపెటండి...!!

## అధికారులకు విద్యార్థుల తల్లిదండ్రుల మొర

**దేవరకొండ సెప్టెంబర్ 18 మనసాక్షి :**

నల్గొండ జిల్లా దేవరకొండ కొండభీమనపల్లి గ్రామ పరిధిలో ఉన్నటువంటి మైనారిటీ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు మిస్సింగ్ అయ్యారు. ప్రిన్సిపాల్ ఎవరు...? పేరుకే నేనే ప్రిన్సిపాల్ అంటూ...సమస్యలు రాగానే నేను కాదు ప్రిన్సిపాల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అంటూ.... సమస్యలు వస్తే కప్పి పుచ్చుకొనె పరిస్థితి ఇక్కడ




నెలకుంది. మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో పదవ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు 1) తౌఫిక్ 2) అబ్దుల్ రహమాన్ 3) ముజిబ్ విద్యార్థులు పాఠశాల నుండి మిస్సింగ్ అయినారు. పాఠశాల సిబ్బంది విద్యార్థులను బయప్రాంతలకు గురి చేయండం వలెనే విద్యార్థులు వెళ్లి పోవడం జరిగింది అని విద్యార్థుల తల్లి తండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లి తండ్రులు మాట్లాడుతూ....ఉపాధ్యాయల నిర్లక్ష్యం తోనే జరిగింది అని ఆరోపిస్తున్నారు .ఇంతకీ మేము ఎవరికీ అడగాలి ఎక్కడ వెళ్ళాలి అని అన్నారు. మంగళవారం మిస్సింగ్ ఐనా విద్యార్థుల కోసం ఇప్పటి వరకు ఎవ్వరు కూడా ఉపాధ్యాయలు పట్టించుకోకుండా ఉన్నారు అని తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు .అసలు మా పిల్లలు (మీ విద్యార్థులు) ఉన్నారా...? ఏమైనా జరిగింద అని విద్యార్థుల తల్లితండ్రులు అనుమానంతో ఉన్నారు. దేవరకొండ మైనారిటీ పాఠశాల మిస్సింగ్ విషయం తెలుసుఉన్న జిల్లా అధికారి ఆర్ సి ఓ విష్ణు మూర్తి గౌడ్ దేవరకొండ సందర్శించి ఎం జరిగిందో విచారణ చేశారు. జిల్లా అధికారి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. మేము కూడా విద్యార్థుల కోసం మా ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు.

## పాఠశాల సందర్శించిన మాజీ ఎమ్మెల్యే:

నల్గొండ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ మైనార్టీ పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు తప్పిపోవడం పట్ల బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**విద్యార్థుల సంఘాల ధర్నా :**

విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల ప్రిన్సిపాల్, నర్స్ మేడం నిర్లక్ష్యంతోనే జరిగింది అని అన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థుల తో కలసి మధ్యాహ్నం భోజనం పరిశీలించినారు. మైనారిటీ పాఠశాలలో ప్రిన్సిపాల్..? ఎవరు నేనే ప్రిన్సిపాల్... నేను ఇన్చార్జి ప్రిన్సిపాల్ అంటూ ఉపాధ్యాయులు వ్యవహరిస్తున్నారు. తక్షణమే మైనార్టీ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని




విద్యార్థి సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. లేని పక్షణ రాష్ట్ర,జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం పిలుపునిస్తామన్నారు. ఎస్ఎఫ్ఐ, యుఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ, విద్యార్థుల సంఘాల నాయకులు....

ఈ కార్యక్రమం లో ఆకారపు నరేష్, వంగూరి వెంకటేశ్వర్లు, బూడిగ వెంకటేష్, మొహమ్మద్ సొబాన్, రామావత్ లక్ష్మణ్, మహమ్మద్ సిరాజ్, నాగార్జున శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండను బంగారు కొండను చేయడమే లక్ష్యం

**మిర్యాలగూడలో రూ. 180 కోట్లతో నాలుగు అండర్ పాస్ ల నిర్మాణం..**

**భూమి పూజ చేసిన రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 18, మన సాక్షి :**

నల్గొండ జిల్లాను బంగారు కొండగా చేయడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం అయన నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణం బైపాస్ వద్ద 180 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నాలుగు వెహికల్ అండర్ పాస్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అక్టోబర్ నుండి రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులతో పాటు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు రాష్ట్రప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నదని, ఇందులో భాగంగా ఇప్పటివరకు 85 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, 500 రూపాయలకే ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ ను ఇస్తున్నామని, 200 యూనిట్లలోపు వారికి జీరో బిల్లులు చెల్లిస్తున్నామని తెలిపారు.

ఆసియాలోనే అతిపెద్ద రైస్ ఇండస్ట్రీస్, అలాగే వాణిజ్యపరమైన పట్టణంగా పేరుపొందిన మిర్యాలగూడ పట్టణం జంక్షన్ లో నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు 180 కోట్ల రూపాయలతో వెహికల్ అండర్ పాసుల నిర్మాణాన్ని చేపట్టామని, త్వరలోనే పనులు ప్రారంభించి సాధ్యమైనంత త్వరగా ఈ పనులను పూర్తి చేస్తామన్నారు. 6 నెలల్లో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా రెండు యూనిట్ల నుండి విద్యుత్ ఇవ్వనున్నామని, ఎస్ఎల్బీసీ సొరంగాన్ని రెండు సంవత్సరాలలో పూర్తి చేసి నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని మంత్రి చెప్పారు. సాగునీటితో పాటు, నల్గొండ జిల్లా వ్యాప్తంగా డబుల్ రోడ్ల నిర్మాణం ,ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే తమ ధ్యేయమని ఆయన తెలిపారు. మిర్యాలగూడ బైపాస్ వద్ద నిర్మిస్తున్న వెహికల్ అండర్ పాస్ కారణంగా భూమి కోల్పోతున్న బాధితులకు న్యాయపరంగా నష్టపరిహారం ఇస్తామని అన్నారు. మిర్యాలగూడ పట్టణ అభివృద్ధిలో భాగంగా ఇటీవల పార్లమెంట్ సభ్యులు రఘువీర్ అమృత్ పథకం కింద 316 కోట్ల రూపాయలను తీసుకురావడం జరిగిందని, దీనిద్వారా తాగునీటి ట్యాంకులతోపాటు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. గతంలోనే మిర్యాలగూడ నియోజకవర్గానికి డిగ్రీ కళాశాలని తీసుకురావడం జరిగిందని , ప్రస్తుతం 10 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను మంజూరు చేయడం జరిగిందని మంత్రి వెల్లడించారు

నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఆర్థిక భారంలో ఉన్నప్పటికీ ప్రజల సౌకర్యార్థం అన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, అంతేకాక గత ప్రభుత్వం చేపట్టి నిలిపివేసిన పనులను సైతం కొనసాగిస్తున్నామని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధికి ముందుండి చేయూత నందిస్తామని, మిర్యాలగూడను అగ్రభాగాన నిలిపేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు .

నాగార్జునసాగర్ శాసనసభ్యులు జై వీర్ రెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ బైపాస్ వద్ద ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ,దీనిని నివారించేందుకు 150 కోట్లతో వెహికల్ అండర్ పాసులు నిర్మిస్తున్నందుకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ వాణిజ్యపరంగా అత్యధిక రైస్ మిల్లులు ఉన్న మిర్యాలగూడ వంటి పట్టణంలో వెహికల్ అండర్ పాస్ నిర్మాణం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా కాపాడుకోవచ్చని, ఈ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని కోరారు. మిర్యాలగూడ పట్టణం మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.సమావేశానికి అధ్యక్షత వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం మిర్యాలగూడ వైపు చూసేలా అభివృద్ధి చేస్తానని, పట్టణాన్ని రహదారులతోపాటు, అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు మంత్రివర్యుల సహకారంతోపాటు, ఎంపీ ,ఇరిగేషన్ శాఖ మంత్రి తోడ్పాటు తీసుకొని ముందుకు తీసుకెళ్తామని చెప్పారు . ఈఎన్ సీ మధుసూదన్ రెడ్డి, క్యాబ్ హైవేస్ చైర్మన్ హరికృష్ణ రెడ్డి , మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడారు. ఆర్ అండ్ బి ఎస్ ఈ సత్యనారాయణ రెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







# కిడ్నాప్ చేసిన నిందితులు రిమాండ్

**లక్షెట్టిపేట్ సెప్టెంబర్ 18 (మన సాక్షి)బీ**



లక్షెట్టిపేట్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లో సభ్యులైన పందిరి లింగయ్య,గుమ్ముల సంతోష్ అనే ఇద్దరు వ్యక్తులని పోటీదారుడైన శకపురం శంకరయ్య ఈ నెల 13 తేదీ రాత్రి సమయంలో కిడ్నాప్ చేశారని లింగయ్య భార్య సరోజ లక్షెట్టిపేట్ పోలీసు స్టేషన్ యందు ఫిర్యాదు చేయగా లక్షెట్టిపేట్ ఎస్సై సతీష్ క్రైమ్ నెంబర్ 180/2024 యూ/సెక్షన్ 140 (3) బిఎన్ఎస్ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తూ, బుధవారం ఉదయం పది గంటల సమయం లో నమ్మదగిన సమాచారం మేరకు కరీంనగర్ ఎక్స్ రోడ్ వద్ద నిందితులని అదుపులోకి తీసుకుని నిందితులని రిమాండ్ కి తరలించినారు.మొదటి నిందితుడైన శకపురం శంకరయ్య తండ్రి వెంకయ్య,(50) , బెస్త, వృత్తి: వ్యవసాయం అతను మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, లక్ష్మీపూర్ గ్రామంలోని మత్స్య సహకార సంగం ఎన్నికలు ఈ నెల14న రోజున ఉండడంతో ఎలాగైనా ఈ ఎన్నికల్లో గెలవాలనే ఉదేశ్యంతో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లో (31) సభ్యులు పాల్గొంటున్నారు. శంకరయ్య కి మద్దతుగా (15) మంది సబ్యులు ఉండగా, అతని కి పోటీ దారుడు అయిన అరుగుల నర్సయ్యకు (16) మంది సభ్యుల మద్దతు ఉండగా, ఇక్కడ గ్రామ ఎన్నికలో గెలిస్తే జిల్లా అధ్యక్షునిగా గెలవచ్చని భావించి, ఎలాగైనా ఈ ఎన్నికలో గెలవాలని, అందుకు వ్యతిరేక వర్గం లోని ఇద్దరు సభ్యులు అయిన పందిరి లింగయ్య,గుమ్ముల సంతోష్ లను మద్దతు కోరిన శంకరయ్య, వారు నిరాకరించడంతో, వారిద్దరిని ఓటింగు రోజున పాల్గొనకుండా తప్పిస్తే, శాఖపురం శంకరయ్య గెలవచ్చనే ఉద్దేశ్యంతో వారిని కిడ్నాప్ చేయాలనే ఉద్దేశ్యంతో అతనికి తెలిసిన మిత్రులైన మహిదీన్ మున్న తండ్రి జానీ మియా, మంచిర్యాల నివాసి,సుందిల్ల దేవేందర్ తండ్రి దేవా దంపూర్ నివాసి, జంగ ఎల్లయ్య తండ్రి ఆశయ్య మంచిర్యాల్ నివాసి, మెట్పల్లి రవి తండ్రి రాజయ్య సబ్బపల్లి నివాసి, తాళ్ల తరుణ్ తండ్రి సమ్మయ్య దంపుర్ నివాసి,

పై వారి సహకారంతో ఇద్దరు సభ్యులను కిడ్నాప్ చేయడానికి శంకరయ్య ఒక లక్ష రూపాయలకు మాట్లాడుకొని, మొదటగా భయానాగా యాబై వేల రూపాయలు ఇచ్చినాడు. ఈనెల 13న రోజున సాయంత్రం సమయంలో రెండు కార్లు ఎర్టిగా, రెనాల్ట్ డస్టర్, కార్లలో లక్ష్మీపూర్ నుండి పందిరి లింగయ్య, గుమ్ముల సంతోష్ లను కిడ్నాప్ చేసి తీసుకొని పోయినారు. నిందితుల నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నది ఎర్టిగా కార్ (టిఎస్ 02 ఈఎఫ్ 4691), డస్టర్ (ఏపీ 09 సీఎం4554),నాలుగు వేల రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని లక్షెట్టిపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేందర్ తెలిపారు.ఈ కేసుని త్వరగా ఛేదించిన లక్షెట్టిపేట్ సీఐ అల్లం నరేందర్ లక్షెట్టిపేట్ ఎస్సై సతీష్,లక్సెట్టిపేట్ సిబ్బంది మురళి, అంజిబాబు, తిరుపతి, సునిల్, ఇతర సిబ్బందిని మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ అభినందించారు.

## ఉద్యోగులకు క్వాటర్స్ కేటాయింపు కౌన్సిలింగ్



**రామగిరి సెప్టెంబర్ 18 (మన సాక్షి):**

రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3 అండ్ అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 207 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 71 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 30 మంది ఉద్యోగులు హాజరై 27 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే అలాట్మెంట్ లెటర్స్ ఇస్తామని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఎస్వోటుజియం బండి సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, డివై.పి.ఎం. గుర్రం శ్రీహరి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోసైటీ మాజీ చైర్మన్ గురవయ్య ఔదార్యం

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 18 మన సాక్షి:**



నేలకొండపల్లి ప్రాధమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘం మాజీ చైర్మన్ ఆరెకట్ల గురవయ్య వరద బాధితుల పట్ల ఔదార్యం చాటుకున్నారు. బుద్దారం గ్రామానికి చెందిన గురవయ్య ఖమ్మం మున్నేరు వరద బాధితులకు 65 చీరలను, రెండు బ్యాగులను మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ కు బుధవారం ఎంపీడీఓ కార్యాలయం లో అందించారు. అదే విధంగా స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది రూ.4,500 నగదు. 35 చీరలు గ్రామస్తుల నుంచి సేకరించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ దాత గురవయ్య, పంచాయతీ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో. ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, ఆర్ డబ్ల్యుఎస్ డీఈఈ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత దళిత బంధు నిధులను విడుదల

**మంగపేట సెప్టెంబర్ 18, మన సాక్షి**



ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో రెండో విడత దళిత బంధు లబ్ధిదారులకు రాష్ట్ర ఆర్థిక శాఖ మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దళిత బంధు పథకానికి సంబంధించిన పత్రాలను అందజేయడం అలాగే వాటికి సంబంధించిన యూనిట్లను పంపిణీ చేయడం తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన సమితి పక్షాన స్వాగతిస్తున్నామని. ఉప ముఖ్యమంత్రి కి ప్రత్యేకంగా రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత బంధు లబ్ధిదారులు అందరు తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కోగిల మహేష్, మడికొండ రమేష్, తెలిపారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోగిల మహేష్, మడికొండ రమేష్, మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎంపికైన రెండో విడత దళిత బంధు లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో ఏ విధంగా అయితే నిధులను విడుదల చేసి ఆదుకుందో, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రెండో విడత దళిత బంధు లబ్ధిదారులకు కూడా తక్షణమే నిధులను మంజూరు చేయాలని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ని. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ని. మంత్రి మండలి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దళిత బంధు లబ్ధిదారులకు న్యాయం చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపే విధంగా ముందుకు సాగాలని కచ్చితంగా దళిత బంధు లబ్ధిదారులందరికీ న్యాయం చేసినట్లయితే దళితులు కూడా ప్రభుత్వానికి అండగా ఉంటారని వారు తెలిపారు. ఇదివరకే 2000 కోట్లు దళిత బందు పథకానికి కేటాయించినట్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, ప్రకటన చేశారని. ఆ ప్రకటనలను నిలుపుకునే బాధ్యత కూడా ప్రభుత్వాన్ని వారు గుర్తుచేశారు. దయచేసి దళితుల అభివృద్ధి కోసం తీసుకువచ్చిన దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అదే విధంగా నిధులను విడుదల చేసి అన్నగారిన వర్గాలైన దళిత బిడ్డల భాగుకు కోసం పనిచేయాలని కోరారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ని. ఉప ముఖ్యమంత్రి ని. మంత్రులను కలిసి రెండో విడత దళిత బంధు నిధులను రాష్ట్ర మొత్తం విడుదల చేసేలా చొరవ తీసుకోవాలని కోరనున్నట్లు. కోగిల మహేష్, మరియు మడికొండ రమేష్ తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 18 మనసాక్షి**



మానవసేవయే, మాధవ సేవ అని పిట్టల నాగరాజు అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశానుసారం, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ సూచన మేరకు కాప్రా ఏరియాలో నివాసముంటున్న ఒక నిరు పేద కుటుంబానికి పెళ్లి ఖర్చు నిమిత్తం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి కుటుంబ సభ్యుల ద్వారా విషయం తెలుసుకొని, ఆ కుటుంబానికి 10,000/- (పది వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకుడు పిట్టల నాగరాజు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెళ్లి అనేది నూరేళ్ళ బంధం, ఆ బంధం ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆగిపోకూడదనే మంచుద్దేశంతో ఇట్టి కార్యక్రమం చెయ్యడం జరిగింది. ఆ గణనాధుని, మైనంపల్లి హనుమంతరావు ఆశీర్వాదం నాకు ఉన్నంత కాలము నేను ప్రజలకు సేవ చేస్తూ ఉంటాను. నా చుట్టూ ఉండే వారు, నతో ఉండేవారు అందరూ బాగుండాలి, అందులో నేను ఉండాలి మాధవసేవే మానవసేవ అని తెలియపరిచారు.

## సమిష్టి కృషితో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం:

**జగిత్యాల,సెప్టెంబర్18,(మన సాక్షి)**



ఈనెల 7వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ శాఖలు అయన విద్యుత్, మున్సిపల్, రెవిన్యూ శాఖలను సమన్వయం చేసుకుంటూ సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గడిచిన 11 రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. గణేష్ ఉత్సవాల ను భక్తిశ్రద్ధలతో జరిపి, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ వారికి సహకరించిన విద్యుత్, మున్సిపల్, రెవిన్యూ, అధికారులకు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. నిమజ్జనం విజయవంతంగా, ప్రశాంతంగా పూర్తయ్యేందుకు సహకరించిన జిల్లా ప్రజలకు, మండపాల నిర్వాహకులకు ఎస్పీ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**జగిత్యాల,సెప్టెంబర్18,మన సాక్షి**



జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా మండల తహసిల్దార్ కార్యాలయానికి సంబంధించిన ,రికార్డ్స్ సరిగ్గా నమోదు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అనంతరం ధరణి సమస్యలు,దరఖాస్తులను పరిశీలించారు. తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చే అన్ని ఫిర్యాదులను స్వతరమే పరిష్కరించాలని అన్నారు. అధికారులు అందరు సమయపాలన పాటించాలని సూచించారు. కార్యాలయ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని చెప్పారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ శ్రీనివాస్ , తాసిల్దార్ వీర్ సింగ్, మండల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ కాలనీలో 1.70 పలికిన లడ్డు

**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు సెప్టెంబర్ 18 మనసాక్షి:**



ఆమనగల్లు పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ కాలనీలో భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో గణనాథుని తొమ్మిది రోజులు పాటు విశేష పూజ లందుకున్నారు.గణనాథుని నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలంలో కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణనాథుని లడ్డు వేలం పాటలో పట్టణానికి చెందిన కౌకుంట్ల శరత్ రెడ్డి 1.70 లక్షలకు లడ్డును దక్కించుకున్నారు. మంచుకొండ చంద్రశేఖర్ ధనలక్ష్మి మాలను రూ 1,02,116 లకు దక్కించుకున్నారు. పసునూరి విష్ణుమూర్తి ఆపిల్ కలశం శాలువాను రూ 55,116 కు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా గ్రహీతలకు గణనాథుని కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించి పట్టణంలోని పుర వీధుల గుండా గణనాథుని శోభయాత్ర నిర్వహించారు.

## ఆలయ ట్రస్టుకు భక్తుడు విరాళం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 18 మనసాక్షి**




కానాజీ గూడ లోని అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రం, కోరిన వారికి కొంగు బంగారమై బాసిల్లుతున్న మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో శుభ బుధవారంని పురస్కరించుకొని స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం 32 ఔషధీకృత ద్రవ్యాధులతో విశేష అభిషేకం, లక్ష్మీ గణపతి, మహాలక్ష్మి మూల మంత్ర హవనం, మృత్యుంజయ చండీ హెూమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి విఘ్నాలు లేకుండా ఘనంగా నిర్వహించి నందుకు భక్తుల సహాయం ఎంతో సంతృప్తి ఇచ్చినది అని అలాగే ఇందుకు సహకరించిన పాత్రికేయ మిత్రులకు కూడా కృతజ్ఞతలు తెలియపరిచారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, జంట నగరాలలో నిత్య అన్న ప్రసాద వితరణ చేస్తున్న ఏకైక ఆలయం కానాజీ గూడ మిలటరీ డైరీ ఫార్మ్ రోడ్ లోని శ్రీ మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం అని అన్నారు. ఆలయ అన్న దాన ట్రస్టుకు గీత ప్రియా, వెంకటరావులు

1,35, 999 రూపాయలు, అక్షరాల (ఒక లక్ష 35 వేల 999 ) చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీలు ఆరంజ్యోతి, భక్తులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ అయిన గురుకుల విద్యార్థుల లేఖ

### సోషల్ మీడియాలో వైరల్

**దేవరకొండ, సెప్టెంబర్ 18, మనసాక్షి :**



నల్గొండ జిల్లా లో మిస్సింగ్ అయిన గురుకుల పాఠశాల విద్యార్థులు రాసి లేక సోషల్ మీడియాలో వైరల్ అయింది. దేవరకొండ నియోజకవర్గం లోని కొండ భీమనపల్లి ముస్లిం మైనారిటీ గురుకుల పాఠశాల అదృశ్యమైన విద్యార్థులు రాసిన లేఖ సోషల్ మీడియాలో కలకలం రేపుతుంది. ముగ్గురు విద్యార్థులు కలిసి రాసిన లేఖలో తాము ఏ తప్పు చేయలేదని, చేయని తప్పుకు కుకింగ్ చేసే వాళ్ళు మరియు స్టాఫ్ నర్స్ తమను తిట్లు తిట్టడం, ఈ విషయం మా తల్లిదండ్రులకు తెలిస్తే మేము చేయని తప్పుకు అవమానంగా భావించి పాఠశాల నుంచి వెళ్ళిపోతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. తాము బిర్యాని ప్యాకెట్లు అనుకున్నామని, అందులో కల్లుకున్న విషయం తమకు తెలియదని లేఖలో రాసి ఉంది.తమకు ఈ జీవితం వద్దని, తాము నిర్దోషులమని చెప్పుకుంటూ సారీ ఫ్రెండ్స్ సారీ టీచర్స్ అని లేఖలో రాసి వెళ్లిపోయారు. ఈ లేఖ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండడంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమై పాఠశాలను సందర్శించడం జరిగింది.

## వైభవంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 18 మనసాక్షి**



మల్కాజిగిరి ఆనంద్‌బాగ్ సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలోని సాయిబాబా ఆలయము నందు సోమవారం పూర్ణిమ సందర్భంగా శ్రీ సత్యనారాయణ వ్రతం ను ఆలయ పూజారి సత్య పండిట్ వైభవంగా నిర్వహించారు. భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ వ్రతం ఆచరిచినారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

ఈ సందర్భంగా సాయిబాబా ట్రస్ట్ ఆనంద్ బాగ్ కమిటీ చైర్మన్ సుభాష్, ఉప ప్రధాన అధ్యక్షులు మనోహర్, కార్యదర్శి సమ్మా రావు, ట్రెజరీ రామకృష్ణ, ఆర్ఎస్.మూర్తి, మల్లికార్జున్, కమిటీ సభ్యులు నాగమురళి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, సెప్టెంబర్ 18, మనసాక్షి :**



షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు, షాద్ నగర్ మున్సిపాలిటీలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ శశాంకతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలిసి పరిశీలించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను అభినందించారు. షాద్ నగర్ నియోజకవర్గం లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ విషయంలో చాలా సందర్భాల్లో తనకు విజ్ఞాపనలు చేయడం జరిగిందని ఈ అంశంలో అర్హులకు ఇండ్లను కేటాయించే విధంగా ఎన్నో సందర్భాల్లో తనతో చర్చించారని తాను కూడా సంబంధిత అధికారులతో చర్చ చేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక తెలిపారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేసి అక్కడ ఏర్పాటు చేయాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు త్వరలోనే అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించే విధంగా అధికారులు వెంటనే చర్యలు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్డిఓ వెంకట మాధవరావు తో పాటు సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడారు.. ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయాలను స్వయంగా పరిశీలించి స్థానిక ఆర్డిఓ వెంకట మాధవరావు తదితర శాఖల అధికారులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు కొన్ని అసంపూర్తిగా ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ చీమ వెంకన్న, ఆర్డిఓ వెంకట మాధవరావు, తాసిల్దార్ పార్థసారథి, కాంగ్రెస్ నాయకులు మోహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పి. వెంకటరామిరెడ్డి, కొంకల్ల చెన్నయ్య, పి రఘు, చెంది తిరుపతి రెడ్డి, మెహమ్మద్ ఇబ్రహీం, సయ్యద్ ఖదీర్, సీతారాం, సుదర్శన్ గౌడ్, కొమ్ము కృష్ణ, ముబారక్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# సుక్కలతీర్థ్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ

## ఎంపీడీవో సత్తయ్య,

**కంగ్టి, సెప్టెంబర్ 18, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం సుక్కలతీర్థ్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఎంపీడీవో సత్తయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు తరగతి గదిలో వెళ్లి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేశారు. ఆయన అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు సమాధానం ఇవ్వడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్థానికంగా మధ్యాహ్న భోజన పథకం పనితీరు, టీచర్లు, విద్యార్థులు హాజరు శాతం పరిశీలించారు.

**" హైస్కూల్లో స్వచ్ఛతా హీ కార్యక్రమం "**

సుక్కలతీర్థ్ పాఠశాలను ఎంపీడీవో సందర్శించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు స్టాప్ అందరితో కలిసి మానవహారం నిర్వహించారు. పాఠశాలలో ఆరోగ్యముపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం విజేతలైన విద్యార్థులకు అందరికీ నోట్ పుస్తకాలు బహుమతిగా అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ.. స్వచ్ఛతా హి సేవ లో భాగంగా ఆరోగ్యము అంటూ వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు జగదేవి, లత, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, తదితరులు ఉన్నారు.

# గ్రామీణ ఓటర్ జాబితా రూపకల్పనలో సహకరించాలి.

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

**పెద్దపల్లి, ధర్మారం,సెప్టెంబర్ ,18 : మన సాక్షి**



బుధవారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పన పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షమాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఈ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో గల అభ్యంతరాలు, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను సెప్టెంబర్ 21 లోపు సంబంధిత మండలాల ఎంపీడీఓలకు లిఖిత పూర్వకంగా సమర్పించాలని, సెప్టెంబర్ 26 లోపు అభ్యంతరాలను పరిష్కరించి, సెప్టెంబర్ 28న తుది ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర భూచయ్య, సిపిఐ పార్టీ ప్రతినిధి టి. సదానందం, తెదేపా పార్టీ జిల్లా అధ్యక్షులు ఎ.తిరుపతి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి శశి భూషణ్, భారాసా పార్టీ ప్రతినిధి ఉప్పు రాజ్ కుమార్, భాజాపా పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ పి.సంపత్ రావు, సిపిఎం పార్టీ ప్రతినిధి ముత్యం రావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధులు శారద రాజ నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ రామగుండం ఇన్చార్జి ఆశ్ పాషా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రులకు అధికారుల భరోసా

## మైనార్టీ గురుకుల పాఠశాలలో సందర్శించిన అడిషనల్ కలెక్టర్, అడిషనల్ ఎస్పీ సందర్శన..!!



**దేవరకొండ, సెప్టెంబర్ 18 మనసాక్షి :**

నల్గొండ జిల్లా దేవరకొండ కొండభీమనపల్లి మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్,జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, పాఠశాల విద్యార్థుల మిస్సింగ్ సంబంధించి వివరాలు మైనార్టీ పాఠశాల జిల్లా అధికారి ఆర్ ఎల్ సి ద్వారా తెలుసుకున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ విద్యార్థి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కడ ఉన్న క్షేమంగా ఉంటారని విద్యార్థి తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. అదేవిధంగా డైనింగ్ హాల్ ప్లే గ్రౌండ్ సందర్శించడం జరిగింది. డైనింగ్ హాల్ పక్కన ఉన్న చెత్తా చెదారంను శుభ్రం చేయాలని ఆర్ ఎల్ సి చెప్పడం జరిగింది. అడిషనల్ ఎస్పీ రాముల నాయక్ వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కడున్నా, పోలీస్ జిల్లా యంత్రాంగం స్పెషల్ టీమ్లను ఏర్పాటు చేసి విద్యార్థుల ఆచూకీ కోసం చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు వేరే ఫోన్ ల నుంచి తల్లిదండ్రులకు విద్యార్థి మిత్రులకు ఫోన్ చేసిన ఏదైనా సమాచారం ఇచ్చిన దేవరకొండ డి.ఎస్.పి గిరిబాబు, దేవరకొండ సీఐ నరసింహులు, లకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీరాములు, డిఎస్పి గిరిబాబు, సీఐ నరసింహులు, ఎమ్మార్వో సంతోష్ కిరణ్ ఉన్నారు.

**దేవరకొండ పోలీస్ వారి విజ్ఞప్తి**

దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామ పరిధిలోని తెలంగాణ మైనార్టీ సంక్షేమ గురుకుల పాఠశాల నుండి మంగళవారం నాడు ఉదయం 8 గంటల సమయంలో పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు షేక్ తౌఫిక్ ఉమార్, ముజీబ్, అబ్దుల్ రెహమాన్ అనే విద్యార్థులు పాఠశాలలో ప్రిన్సిపల్ కు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పాఠశాల నుండి వెళ్లిపోయారు. వీరిని గుర్తించిన వారు ఎవరైనా ఉంటే దేవరకొండ పోలీసు వారికి సమాచారం ఇవ్వాల్సిందిగా పోలీసు వారు కోరుతున్నారు. సమాచారం తెలిసినవారు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించండి.సీఐ నరసింహులు 87126 70154, ఎస్సై రమేష్ 87125 94 598.

# చెత్తను ఎత్తిపోయడం మరిచారు

**కంగ్టి , సెప్టెంబర్ 18, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని బోర్గి గ్రామంలో పలు వీధుల్లో మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని గత 15 రోజుల కిందట తొలగించి సీసీ రోడ్డుపై వేశారు. అయితే కాల్వలో నుంచి తొలగించిన చెత్తను ఎత్తిపోయడం మరిచారని స్థానికులు రజనీకాంత్ బుధవారం తెలిపారు. సీసీ రోడ్డుపై చెత్త అలాగే ఉండడంతో పందులు వాటిని చిందరవందరగా చేయగా, చెత్త మళ్లీ మురికి కాలువలోకి వెళ్లిందన్నారు. పంచాయతీ కార్యదర్శి కి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ అధికారులు స్పందించి చెత్తను టాక్టర్ ద్వారా తరలించాలని కోరారు.

# బోరువెల్ బాగుచేయండి సారు.

**మందమర్రి రూరల్.18.సెప్టెంబర్ మనసాక్షి.**



గత రెండు సంవత్సరాలుగాచేతి పంపుపనిచేయక మందమర్రి మండలంలోని సారంగపల్లి %బా.జ%కాలనీవాసులు.అనేకఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీ సరఫరా చేస్తున్న త్రాగునీరు కేవలం 1.30.2.00గంటలు సరఫరా చేస్తున్న త్రాగునీరు సరిపోకపోవడంతో కాలనివాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అక్కపాక ఓదెమ్మ. ఆసంపల్లి కిష్టమ్మలు ఆవేదనవ్యక్తంచేశారు. ఇక మిషన్భగీరథ నీళ్లయితే రావడమే లేదని వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోరువెల్ ను బాగుచేయించి మాకనీటి ఎ ద్దడి తీర్చాలని వారు స్పష్టంచేశారు.

# వరద బాధితుల కు ఆటా, పాటలతో విరాళాల సేకరణ

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 18 మన సాక్షి:**



ఖమ్మం మున్నేరు వరద బాధితుల సహాయార్థం నిరుద్యోగ కళాకారులు విరాళాలు సేకరించారు. మండల కేంద్రంలో బుధవారం కళాకారులు ఆటా, పాటలతో సందడి చేస్తూ విరాళాల కోసం గజ్జె కట్టారు. మున్నెరు ముంపు బాధితుల బాధలు, గోడు ను వివరిస్తూ వారి వంతుగా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కళాకారుల సంఘం ప్రతినిధి పెద్దపాక విజయ్ మాట్లాడారు....మున్నెరు బాధితుల కోసం తాము గజ్జె కట్టి, ఆడిపాడి తమ వంతుగా వారికి అండగా నిలిచేందుకు నిరుద్యోగ కళాకారులు విరాళాలు సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాకారులు పాతకోటి నరసింహారావు, పి.రాము. పుల్లారావు, పుల్లయ్య, గురవయ్య, నాగేశ్వరరావు, లక్ష్మీకాంతం, లలిత, విజయ్, వంశీ, పేరాల నగష్, నరసింహారావు, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా సర్వేలో జాప్యం చేసే బిఎల్వో లపై చర్యలు

## తహశీల్దార్ జాదవ్ మాణిక్యరావు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ మన సాక్షి:**



ఓటర్ల జాబితా పై జరుగుతున్న ఇంటింటా సర్వే లో నిర్లక్ష్యం చేసే బీఎల్ వో లపై చర్యలు తీసుకుంటామని నేలకొండపల్లి తహశీల్దార్ జాదవ్ మాణిక్యరావ్ అన్నారు. మండలం లోని కోనాయిగూడెంలో జరుగుతున్న ఇంటింటా సర్వే ను బుధవారం పరిశీలించారు. బీఎల్వే కు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మండలం లో పలు పంచాయతీలలో ఇంటింటా సర్వేలో చాలా వరకు వెనకబడి ఉన్నారని అన్నారు.

కలెక్టర్ ఆదేశాల మేరకు వారికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. నూరు శాతం పక్కాగా ఇంటింటా సర్వే ను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే ఎంతటి వారైనా సరే సహించేది లేదని -హెచ్చరించారు. సకాలంలో వారు విధులను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికైనా సర్వేలో వెనకంజలో ఉన్న బీఎల్ వో లువెంటనే పని పూర్తి చేయాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో కోనాయిగూడెం పంచాయతీ కార్యదర్శి బీ. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రమణ మహర్షి ఫుడ్ కోర్ట్ కు జరిమాన






**రాజేంద్రనగర్ సెప్టెంబర్ 18,మనసాక్షి :**

నాణ్యత ప్రమాణాలు పాటించని హెూటల్ యజమానికి 10,000/- జరిమానను బండ్లగూడ జాగీర్ కమీషనర్ శరత్ చంద్ర విధించారు. బుధవారం హైదర్షకోట శాంతినగర్ లోని శ్రీ రమణ మహర్షి ఫుడ్ కోర్ట్ ను కమిషనర్ ఆకస్మికంగా తనిఖి చేయగా హెూటల్ యాజమాన్యం ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు అని గుర్తించి యజమానికి 10,000/- జరిమానా విధించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. మరల ఇలా ఇష్టానుసారంగా హెూటల్ ను నిర్వహిస్తే సీజ్ చేస్తామని వారిని హెచ్చరించారు.కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రవణ్, శానిటరీ జవాన్లు మల్లేష్, నరేందర్, రాము,శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు..

# ఇరువర్గాల ఘర్షణ

## ఆందోళన కారులను చదరగొట్టిన పోలీసులు.

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 18 మనసాక్షి :-**

జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి 9:30 గంటల ప్రాంతంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా ఒక వర్గానికి చెందినవారు పాత బస్టాండ్ వీరా సావర్కర్ చౌరస్తాలో ఒక వర్గం వారు జెండా పాతడంతో ఘర్షణ మొదలైంది. ఇరువర్గాల వారు ఒకరి మీద ఒకరు రాళ్లు విసురుకున్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాల వారిని లాఠీచార్జ్ చేసి చెదరగొట్టారు. పోలీసులు స్వల్ప లాఠీచార్జి చేసి ఆందోళన కారులను చేదరగొట్టారు. కొంతసేపటి తర్వాత పోలీసులు సంఘటన స్థలాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు.ఇ

# సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**నల్లగొండ .సెప్టెంబర్ 18,మన సాక్షి:**



ప్రవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ కార్మికులకు ప్రత్యేకసంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ యూనియన్ నల్లగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు గూండా నాగయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శి వరికుప్పల హనుమంతు, సెక్రటరీ బొజ్జ జానీ, కోశాధికారి జహంగీర్లు, మాట్లాడుతూ ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికుని కి ఇచ్చే ఆరు లక్షల 30 వేల నుంచి 10 లక్షల రూపాయల వరకు పెంచాలని , అర్హత కలిగిన ప్రతి ఎలక్ట్రికల్ కార్మికునికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లును మంజూరు చేయాలని, నల్లగొండ వ మండల కేంద్రంలో యూనియన్ కార్యాలయం కొరకు 500 గజాల స్థలం ప్రభుత్వం ఇవ్వాలని కోరారు . ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు రాచకొండ చంద్రశేఖర్ గోలి వెంకన్న, తండు పరుశురాం, కుకుడాల సత్తిరెడ్డి, షేక్ షబ్బీర్, రవీందర్ ,షేక్ అభి, సయ్యద్, అఖిల్, సముద్రాల శంకర్ ,పైళ్ల వెంకన్న ,ఎండి అప్రోచ్ ,షేక్ నదీమ్, తదితరులు పాల్గొన్నారు.

# కుక్క కాటుతో గేదె మృతి.

**కొడంగల్ సెప్టెంబర్ 19 మన సాక్షి.**



కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం పరిధిలోగల నంద్య నాయక్ తండా గ్రామపంచాయతీ కిషన్ నాయక్ అనే రైతు కుక్కల దాడికి గేదె మృతి చెందడం జరిగింది. రెండు రోజుల క్రితం వీధి, కుక్కలు కలవడంతో 70 వేల గేదె ఆరోగ్యం క్షేమంగా మారి మృతి చెందడం జరిగింది. అదేవిధంగా కిసాన్ నాయక్ అనే రైతు ఉన్న ఒకే ఒక గేదెపై జీవనం సాధిస్తున్నారు. వారి కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించాలని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు రమేష్, బాలు నాయక్, పాండు నాయక్, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిమర్జనానికి బయలుదేరిన బొజ్జ గణపయ్య

**రామసముద్రం సెప్టెంబర్ 18,మన సాక్షి:**



మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి కాలనీ 2లోబుధవారం కనులపండవుగా ఉట్లోత్సవం మరియు వినాయక నిమర్జనం జరిగింది. మేళతాళాల నడుమ పురవీదుల్లో ఊరేగింపు వైభవం గా జరిగింది. అంబేద్కర్ సర్కిల్ నందు బానసంచాలు కాలుస్తూ యువతీ,యువకులు చిన్న పిల్లలు రంగులు చల్లుకుని కోలా హాలంగా నిమర్జనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కాలనీ వాసులు పెద్దలు, యువకులు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై వెంకటసుబ్బయ్య పోలీస్సిబ్బంది బందోబస్త్ నిర్వహించారు. సాయంత్రం చెరువులో స్వామి వారిని నిమర్జనం చేశారు.

# 4.21లక్షలకు వినాయక లడ్డు కైవసం

**శేరిలింగంపల్లి ( సెప్టెంబర్ 18)మన సాక్షి**



శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లోని హుడ ఫేస్ 2 లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఊరిటీ వెంకట్రావ్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ శివ శక్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద బుధవారం నాడు లడ్డు వేలంపాటను నిర్వహించారు ఇ వేలంపాటలో మొదటి లడ్డును ఎస్ఎల్ఎన్ కంపెనీ యజమాని డీ సుబ్బారావు 4.21లకు స్వంతం చేసుకోగా రెండవ లడ్డును శ్రీ శివ శక్తి యూత్ సభ్యుడు అభిరామ్ సాయి 2.25 వేలకు స్వంతం చేసికోవడం జరిగింది ఈ సందర్భంగా ఊరిటీ వెంకట్రావ్ మాట్లాడుతూ చందానగర్ లో తన ఇంటి వద్ద 2019 ఒక చిన్న వినాయకుడితో మొదలు పెట్టి నేటికి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని మొదటి సంవత్సరం వేళల్లో పలికిన లడ్డు ఈరోజు లక్షల్లొ పలకడం ఎంతో ఆనందంగా ఉందని గత పదకొండు రోజులుగా నిత్య పూజలను అందుకున్న లడ్డు ను స్వంతం చేసుకున్న సుబ్బారావ్ .అభిరామ్ సాయి లకు శుభాకాంక్షలు తెలియజేశారు

# హనుమాన్ నగర్ కాలనీ గణేష్ లడ్డు వేలం పాట

**నల్లగొండ ,సెప్టెంబర్ 18, మన సాక్షి:**



స్థానిక నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని 35 వ వార్డులోని హనుమాన్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పంచముఖ గణనాధుని 11 రోజుల పూజల అనంతరం లడ్డును వేలం వేయగా పట్టణానికి చెందిన ఆకోజు వెంకటేశ్వర్లు పుష్పమ్మ దంపతులు 61,000 300 రూపాయలకు అనంతరం అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించి
గణనాధుని నిమజ్జనం ఈ సందర్భంగా లడ్డు దక్కించుకున్న వెంకటేశ్వర్లు పుష్పమ దంపతులు మాట్లాడుతూ ఆ గణేష్ ని ఆశీస్సులతోనే తమకు లడ్డు వేలంలో దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. లడ్డు దక్కించుకున్న వారికి అసోసియేషన్ సభ్యులు శాస్త్రోక్తంగా , శాలువా కప్పి లడ్డూను అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లెంకల మోహన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి , పున్న శ్రీనివాస్ , రామలింగం, అలుగుబెల్లి శ్యాంసుందర్ రెడ్డి, నరేంద్రబాబు , సతీష్, వాసుదేవ రెడ్డి , మరియు కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలు కూడా ప్రాధాన్యం

**తహశీల్దార్ - సునిత ఎల్జిబెత్**

**ముదిగొండ మన సాక్షి సెప్టెంబర్ 18:**



మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలోని ఉన్న జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు బాణాపురం గ్రామంలో జరుగుతున్నటువంటి మండల స్థాయి క్రీడా పోటీలకు వెళ్తున్న విద్యార్థులకు కావలసిన జర్సీలను మండల తహశీల్దార్ సునిత , ఆ గ్రామ పూర్వ విద్యార్థి అయినటువంటి పల్లెపొంగు రాజశేఖర్ తన జీవిత గురువు అయిన గ్రామ పెద్దలు, డాక్టర్ పల్లెపొంగు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా తన కర్తవ్యం గా భావించి సేవా బావ దృక్పథంతో విద్యార్థులకు జర్సీలను అందించడం జరిగింది... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముదిగొండ మండల తహసిల్దార్ సునిత ఎల్జిబెత్.. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ప్రాధాన్యమని భవిష్యత్తులో మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడలలో పాల్గొని మంచి నైపుణ్యాన్ని సంపాదించుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ఉపదేశించడమైనది. ఇదే పాఠశాలలో చదివి మళ్ళీ అదే పాఠశాల విద్యార్థులకు సేవా దృక్పథంతో జెర్సీలను అందజేసిన రాజశేఖర్ ని అభినందించి మండలంలోని ప్రతి ఒక్కరు కూడా ఇలాంటి సేవా దృక్పథంతో ప్రభుత్వ పాఠశాలలకి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు ఇన్చార్జి హెడ్ మాస్టర్ వజీర్ పాషా, ధన్ రాజ్,వెంకటేశ్వర్లు,కవిత, పరశురామ్, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ కిషన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోరట్ల పద్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్ధుల హాజరు శాతంను పెంచండి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 18 మన సాక్షి :**



విద్యార్థుల హాజరు శాతం ను ప్రభుత్వ పాఠశాలలో పెంచాలని ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ అన్నారు. మండలం లోని పైనంపల్లి, చెరువుమాధారం, రాజారాంపేట ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సామార్థ్యం ను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాలకు రాని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేశారు. అదే విధంగా వినాయక మండపాల వద్ద నృత్యాలు చేస్తున్న విద్యార్థులను కలిసి స్వయంగా పాఠశాలకు తీసుకొచ్చారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...బడి కి సక్రమంగా రాని విద్యార్థుల పై -ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అవసరమైతే. ఉపాద్యాయులు వారి ఇళ్ళకు వెళ్లి తలిదండ్రులకు కౌన్సిలింగ్ చేసి విద్యార్థులు పాఠశాల కు వచ్చేలా చూడాలని సూచించారు. మధ్యాహ్నం బోజనం లో రాజీపడకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. విద్యార్థులకు బోధన అర్థమయ్యే రీతిలో బోధించి ఉత్తమ ఫలితాలు సాధించేలా సమన్వంతో ముందుకు సాగాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి చలపతిరావు, సీఆర్పీ లు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం.



**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 18 మనసాక్షి :-**

జిల్లా కేంద్రంలోని పాత గంజిలో గల యశోద కేర్ హాస్పిటల్ మరియు లైన్స్ క్లబ్ నారాయణపేట వారి ఆధ్వర్యంలో ఈనెల 20 న శుక్రవారం పాత గంజ్ లోగల యశోద కేర్ ఆసుపత్రిలో ఉదయం 10గంటలనుండి సాయంత్రం 4గంటల వరకు మహిళ లకు మరియు యువతుల ఆరోగ్య సమస్యల పై నిర్వహించే ఉచిత మెగా వైద్య శిభిరాన్ని మహిళలు యువతులు సద్వినియోగం చేసువాలని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్, ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు ప్రీతిరెడ్డిలు బుధవారం తెలిపారు. ఈ ఉచిత వైద్యశిభిరంలో గర్భధారణ సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత, లైంగిక ఆరోగ్య సమస్యలు, ఎండోమెట్రోసిస్ సంబంధిత వ్యాధులకు ఉచిత చికిత్సతో పాటు ల్యాబ్ పరీక్షలు స్కానింగ్ లు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేస్తామనితెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు ఎం జనార్ధన్, రవి గౌడ్, బాలాజీ, కృష్ణ మూర్తి హాస్పిటల్ సిబ్బంది సురేష్, వెంకటేష్,విమల తదితరులు పాల్గొన్నారు

# డ్రోన్ వరి పంటకు పిచికారి పరిశీలించిన వ్యవసాయాధికారి



**రామగిరి సెప్టెంబర్ 18 మన సాక్షి**

రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో విజయేందర్ రెడ్డి అనే రైతుకు చెందిన 20 ఎకరాలలో డ్రోన్ ద్వారా హెక్సకోనాజోల్ అనే శిలీంద్ర నాశకాన్ని వరి పంటకు పిచికారి చేయడాన్ని మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ పరిశీలించారు. డ్రోన్ ద్వారా రెండు లేదా ఎక్కువ మందులు ఒకేసారి పిచికారి చేసేట్టపుడు,అన్ని మందులు ఒకేసారి డ్రోన్ ట్యాంక్ లో వేయకుండా, బయట కుండా లేదా ట్యాంక్ లో నీటితో కలపడం ద్వారా అవక్షేపం ఏర్పడకుండా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఈఒ మౌనిక, రైతులు పాల్గొన్నారు.

# మిలాద్-ఉన్-నబి శాంతియుతంగా జరుపుకోవాలి.

**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.**

**నారాయణపేట టౌన్ :- సెప్టెంబర్ 18 మనసాక్షి,**



జిల్లా కేంద్రంలో నేడు జరిగే మిలాద్-ఉన్-నబి పండగ ర్యాలీ నీ జిల్లా పరిధిలో శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముస్లిం కమిటీ సభ్యులు మిలాద్ ఉన్ నబి ర్యాలీని శాంతియుతంగా, సామరస్యంగా నిర్వహించుకోవాలని అందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయడం మరియు పోలీస్ పికెట్స్ ఏర్పాటు, ప్రధాన చౌరస్తాలలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అందరూ శాంతియుతంగా కులమతాలకతీతంగా పండుగ ర్యాలీని నిర్వహించుకోవాలని సూచించారు. ఇతర మతస్తులను కించపరిచే విధంగా పోస్టులు పెడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. సోషల్ మీడియాపై, సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా పోస్టులు పెడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# నీళ్లు రాక రైతుల కళ్లల్లో కన్నీళ్లు వస్తున్నాయి...!

**- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**నడిగూడెం సెప్టెంబర్ 18,మన సాక్షి :**

సాగర్ ఎడమ కాలువకు నీళ్లు రాక రైతుల కళ్ళల్లో నీళ్లు వస్తున్నాయని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని కాగిత రామచంద్రపురం వద్ద సాగరకు కాల్వకు పడిన గండి మరమ్మత్తు పనులను, నీరులేక ఎండిన పొలాలను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ఉసురు పోసుకుంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. కమిషన్ల కోసం టెండర్ల పేరుతో కాలయాకున చేస్తూ రైతుల పొలాలు ఎండబెడుతున్నారన్నారు. ఎండిన పొలాలకు ఎకరాకు 20,000 నష్టపరిహారం చెల్లించాలని తక్షణమే ఎడమ కాల్వకు సాగర్ నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. గండి మర్మత్తుల పనుల నిర్లక్ష్యంలో మంత్రి ఉత్తమ్ బాధ్యత వహించాలన్నారు. గండి పడి 18 రోజులైనా పనులు పూర్తి చేయటం చూసినామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి,బిఆర్ఎస్ నాయకులు అనంతుల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, యాతాకుల వీరాస్వామి, లంజపల్లి నాగేశ్వరరావు, నలమాద నారాయణరావు, బొల్లం శ్రీనివాస్ దున్నా సుధాకర్, దాసరి శ్రీను, బోనగిరి ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# జలమండలి అధికారి అశోక్ రెడ్డితో పీఏసి చైర్మన్ ,సమావేశం

**శేరిలింగంపల్లి (సెప్టెంబర్ 18)మన సాక్షి**



శేరిలింగంపల్లి నియోజకర్గంలో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని బుధవారం హైదరాబాద్ జలమండలి కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని పీఏసీ చైర్మన్ , శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి,అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలనీ గాంధీ విజ్ఞప్తి చేశారు. త్వరితగతిన పైప్ లైన్ నిర్మాణ పనులను పూర్తిచేసే విధంగా అధికారులను ఆదేశించాలని అన్నారు..దీనికి సానుకులంగా స్పందించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ సీవరేజ్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని విడతల వారీగా నిధులను సమకూరుస్తానని హామీ ఇచ్చారు. దీనికి ఎమ్మెల్యే గాంధీ ఎండీ అశోక్ రెడ్డి , ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాహుల్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు**

**సూర్యాపేట,సెప్టెంబర్ 18,మన సాక్షి:**



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పైన బిజెపి, శివసేన నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దిష్టిబొమ్మ దగ్ధంచేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పి సి సి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్ రావు మాట్లాడుతూ రాహూల్ గాంధీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టు, బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్ మంత్రి రఘురాజ్ సింగ్ లాంటి బిజెపి నాయకులు వెంటనే రాహుల్ గాంధీ గారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన మహారాష్ట్ర శివసేన ఎం.ఎల్.ఏ సంజయ్ గైక్వాడ్ పై చర్యలు చేపట్టాలని కోరారు. రాహుల్ గాంధీ పై వ్యాఖ్యలు చేసిన వారిపై తక్షణమే పోలీస్ లు కేసు నమోదు చేయాలని, నరేంద్ర మోడీ తన మంత్రులతో వెంటనే క్షమాపణ చెప్పించాలని కోరారు. ప్రజల్లో రాహుల్ గాంధీ పై పెరుగుతున్న ఆదరణ ను తట్టుకోలేక పోతున్నారు.ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి పరిణామాలు మంచిది కాదన్నారు. రాహుల్ గాంధీ ని అంతమం దించేందుకు బీజేపీ శివసేన నాయకులు ప్రయత్నం చేస్తున్నారని, గట్టి భద్రతను రాహుల్ గాంధీకి కల్పించాలని కోరారు.

రాహుల్ కు బహిరంగ క్షేమపన చెప్పలాని లేని యెడల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తిరగబడి ప్రత్యక్ష చర్యలకు పూనుకుంటాం

అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గండూరి రమేష్,వేముల కొంద పద్మ సైదులు, అక్కినేపల్లి జానయ్య, నాగుల వాసు, రుద్రంగి రవి, తంగెళ్ళ కరుణాకర్ రెడ్డి, నాగూ నాయక్, సాజిద్, పోలెబోయిన నర్సయ్య, అబూబకర్ సిద్దిఖీ, దివ్య, దైద రవి, మల్లేష్, సైదులు, అరుణ్ కుమార్, సాయినేత తదితరులు పాల్గొన్నారు..

# ఎస్సైని కలసిన టీడీపీ నాయకులు

**రామసముద్రం,సెప్టెంబర్ 18,మన సాక్షి:**




అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం ఎస్సై వెంకట సుబ్బయ్యను బుధవారం టీడీపీ నాయకులు కలిసి దుష్యాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై దృష్టికి పలు అంశాలపై చర్చించారు. ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకోస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో గొడవలు లేకుండా సామరస్యంగా ప్రజలు నడుచుకునేలా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సైని కలిసిన వారిలో టీడీపీ నాయకులు గజ్జల సీతప్ప, చిన్నూస్వామి కమ్మవారిపల్లె సుబ్రహ్మణ్యం నాయుడు ఎంవీ.రమణ, మోడల్ స్కూల్ చైర్మన్ బాలాజీ, వెంకట్రమణ, చంద్రప్ప, పాల్గొన్నారు.

# అవినీతి, అక్రమాలకు సింగరేణిలో భాగస్వాములు కావాలి

**నాణ్యత పాటించని అధికారులు, కాంట్రాక్టర్లు, ఏజెన్సీలపై కూడా కఠిన చర్యలు**

**విజిలెన్స్ విభాగంపై సమీక్షలో సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ స్పష్టీకరణ**

**రామగిరి సెప్టెంబర్ 18 (మన సాక్షి):**



సింగరేణి సంస్థ పూర్తి పారదర్శకంగా, అవినీతి రహితంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది అక్రమార్కులు అమాయకులైన కార్మికుల్ని మోసం చేస్తున్నారని తెలుస్తోందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ హెచ్చరించారు. ఇప్పటికే మెడికల్ బోర్డు పేరిట అక్రమాలకు తావు లేకుండా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, నేర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయించడం జరిగిందన్నారు. ఇటీవల మెడికల్ బోర్డు ప్రక్రియలో దళారులపై సీఐడీ నివేదిక ఇచ్చిన తర్వాత, దీని ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే మెడికల్ బోర్డు సహా కంపెనీకి నష్టం కలిగించే పనులు చేస్తున్న ఉద్యోగులు, ఇతరుల సమాచారాన్ని కంపెనీ విజిలెన్స్ విభాగానికి 9491144104 నెంబరులో లేదా %జఅస్త్రఏంషఎశ్రీఎఅఅవం.ఏశీఎ% మెయిల్కు ఆధారాలతో పంపించాలని సూచించారు. అక్రమార్కులపై కచ్చితమైన సమాచారాన్ని ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచడంతోపాటు వారికి రూ.10 వేల ప్రోత్సాహక బహుమతిని కూడా ఇవ్వాలని నిర్ణయించామన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి బుధవారం విజిలెన్స్ శాఖ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు స్థానం లేదని, అక్రమార్కులపై విజిలెన్స్ శాఖ గట్టి నిఘాను ఉంచాలని, కార్మికులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అవినీతిని అరికట్టడంలో సహకరించాలన్నారు. కారుణ్య ఉద్యోగ నియామక ప్రక్రియలో సింగరేణి ఉద్యోగులు అవినీతికి పాల్పడినట్లు తేలితే వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తామని, ఇతరులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు అందజేసి అన్ ఫిట్ అవుతున్న వారికి కంపెనీ ద్వారా లభించే టర్మినల్ బెనిఫిట్స్ను నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించారు. . త్వరలోనే మిగిలిన 327 పోస్టుల ఫలితాలను విడుదల చేయనున్నట్లు చెప్పారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఆస్తులు, క్వార్టర్లను పరిరక్షించడం అందరి బాధ్యత అని సీఎండీ ఎన్.బలరామ్ చెప్పారు. దీన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్క ఉద్యోగి కృషి చేయాలన్నారు. సింగరేణి ఆస్తులు, క్వార్టర్ల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి జీఎం(విజిలెన్స్) ప్రసాదరావు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వచ్ఛతాహిసేవ ర్యాలీ

**రామసముద్రం,సెప్టెంబర్ 18,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో బుధవారం ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ఊలపాడు పంచాయతీ దిన్నిపల్లె సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ నందు అధికారులు విద్యార్థులు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఏపీ మోడల్ స్కూల్ నందు పంచాయతీ పాలన అధికారి రమణ ఆధ్వర్యంలో అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు ప్లకార్డులతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ప్రజలు వ్యక్తి గత పరిశుభ్రతను పాటించనప్పుడే రోగా లకు దూరంగా ఉంటారన్నారు. ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజవంతం చేసి గాంధీజీ కలలు గన్న గ్రామసీమలు అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఈకార్యాక్రమంలో రమణ పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, పంచాయతీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రవి, ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, నాగరాజ, పీడీ ఇందిరా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమ బోర్డును ప్రైవేటు, కార్పోరేట్ శక్తులకు అప్పగించోద్దంటూ

**- కలెక్టరేట్ ముందు ధర్నా**

**సూర్యాపేట,సెప్టెంబర్ 18,మన సాక్షి:**



భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ ప్రైవేట్ కంపెనీలకు అప్పగించోద్దంటూ ప్రభుత్వమే సంక్షేమ పథకాలను కార్మికులకు అందించాలని 11 స్కీములను మెరుగుపరచాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర పిలుపులో భాగంగా బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున హాజరై ధర్నాను నిర్వహించారు.పదిమంది ప్రతినిధులకు కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడానికి పోలీసులు అనుమతిని ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్రంగా వ్యతిరేకించారు. కార్మికుల ధర్నా వద్దకే అధికారులు రావాలని కోరారు .ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ( ఐఎఫ్ టి యు)రాష్ట్ర అధ్యక్షులు గంట నాగయ్య , సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నేమ్మాది వెంకటేశ్వర్లు, బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏల్క సోమయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు చెందే స్కీములను ప్రైవేటు, కార్పోరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్(సి ఐ టి యు) జిల్లా నాయకులు మాగి లింగయ్య, చిక్కుల ఉపేందర్, శీలం వేణు, వెంకన్న, మంజుల, పద్మ, జహంగీర్, తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం( ఐ ఎఫ్ టి యు) జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, రామ్ నరసయ్య, గడ్డం ఉపేందర్, మరికంటి ఉపేందర్, బరపాటి శ్రీను, కుమార్, గడ్డం సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవినీతి తిమింగలం.

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 18 మనసాక్షి :-**



జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అవినీతి అధికారిపై తక్షణమే విచారణ జరపాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధరణి సమస్యలు పరిష్కారం కావాలంటే కలెక్టర్ కార్యాలయంలో ఒక రెవెన్యూ ఉన్నతాధికారికి ముడుపులు ముడుతున్నాయని ఆరోపించారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులే అక్రమాలకు,అవినీతికి పాల్పడితే పేద ప్రజలకు ఏట్లా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. అధికారి తీరు మారకుంటే తగిన ఆధారాలు బయట పెడతానని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో కూడా ప్రజల భూ సమస్యల పరిష్కారం కావడంలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు ధరణి సమస్యలతో ఇబ్బందులు ఎందుర్కొంటుంటే రెవెన్యూ యంత్రాంగం ఏం చేస్తుందని మండిపడ్డారు. తక్షణమే జిల్లా కలెక్టర్ పై విషయంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ పేట నియోజకవర్గ అధ్యక్షుడు హన్మంతు,సోషల్ మీడియా ఇంచార్జి అశోక్,బీఎస్పీ నాయకులు తిరుమలేష్,తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా, రెవెన్యూ సమస్యలు పరిష్కరించడంలో జిల్లా రెవెన్యూ యంత్రాంగం విఫలం.**

**ధరణి సమస్యలు పరిష్కారం కావాలంటే జిల్లా కార్యాలయంలో ముడుపులు ఇవ్వాల్సిందే**

# రూరల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**ప్రతి విద్యార్థికి సాఫ్ట్ స్కిల్స్ పై ప్రత్యేక శిక్షణ**

**కళాశాల ప్రిన్సిపాల్ కె రమాకళ్యాణి**

**లక్షెట్టిపేట్ సెప్టెంబర్ 18 (మన సాక్షి)**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల లక్షెట్టిపేట బాలికలు యందు నిర్మాణ్ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ మరియు సి ఎస్ ఆర్ ఇనిషియేటివ్ ఆఫ్ మైక్రోసాఫ్ట్ ఇండియా ఆర్గనైజేషన్ ల సంయుక్త భాగస్వామ్యంతో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించినట్టు కళాశాల ప్రిన్సిపల్ కె. రమా కల్యాణి తెలియజేశారు. ఇట్టి కంప్యూటర్ ల్యాబ్ కు 20 కంప్యూటర్లు సమకూర్చబడ్డాయని, ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ పై ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని తెలియజేశారు. శిక్షణ కార్యక్రమాల కోసం ప్రత్యేక ఇన్స్టక్టర్ కుమారి, అనురాధ, నియమించబడ్డారని, రూరల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో భాగంగా, గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థినీ విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ నేర్పించాలన్న ఉద్దేశంతో ఇట్టి సంస్థ ఏర్పాటు చేయబడిందని, వీటి నిర్వహణకు నిధులను మైక్రోసాఫ్ట్ ఇండియా వారు ఏర్పాటు చేస్తున్నారని రమా కళ్యాణి తెలియజేశారు. ఇలాంటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు – కంప్యూటర్ ల్యాబ్ లక్సెట్టిపేట గురుకుల పాఠశాలకు కేటాయించబడడాన్ని తమ పాఠశాలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని,ఈ సందర్భంగా పై రెండు సంస్థలకు పాఠశాల యాజమాన్యం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ప్రిన్సిపల్ తెలియజేశారు. నిర్మాణ ల్యాబ్ ప్రారంభోత్సవంలో ప్రిన్సిపల్ తో పాటు వైస్ ప్రిన్సిపల్ కే. మహేశ్వరరావు, కంప్యూటర్ ఇన్స్టక్టర్లు అనురాధ, స్పందన, మయూర్ పాట్నాల సీఈఓ, అనురాధ పుల్ల చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్, మనోహర్ గంగాధరి ప్రాజెక్ట్ మేనేజర్, మహేష్ కుమార్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్, ఉపాధ్యాయ సిబ్బంది,ఆఫీసు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సైని కలిసిన దళిత సంఘం నాయకులు

**రామసముద్రం, సెప్టెంబర్ 18, మన సాక్షి:**

ఎస్సీ, ఎస్టీ కేసులను సత్వరం పరిష్కరించాలని దళిత సంగ నాయకులు ఎస్సై వెంకట సుబ్బయ్యను కోరారు. బుధవారం ఎస్సై వెంకటసుబ్బయ్యను సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు దళిత నాయకులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులు పరిష్కరించి మాకు న్యాయం చేయాలని కోరారు. ఎస్సై సానుకూలంగా స్పందించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కర్ణాటక మద్యం, కోడిపందేలు, అక్రమ రవణాపై తనకు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర దళిత అధ్యక్షులు శంకరప్ప, సమతాసైనిక్ అధ్యక్షులు జయరాజ్, మాజీ జడ్పీటీసీ శివశంకర్, కృష్ణప్ప, అరికెల రామాంజులు, కొమ్ము నారాయణస్వామి, బాలాజీ, గంగప్ప, శివ, శ్రీనివాసులు, శంకర, రాజేంద్ర, ప్రభు, రమణ, వెంకటరమణ, రెడ్డెప్ప,సి.శంకర తదితరులు పాల్గొన్నారు.

# ఖైలాస్ హిల్స్ కాలనీలో గణనాధుని అన్నదాన

**కుత్బుల్లాపూర్, 18 సెప్టెంబర్ (మన సాక్షి)**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని గాజులరామారం కైలాస్ హిల్స్ కాలనీలో గణనాధుని అన్నదాన కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమం కైలాసిస్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ గణనాధుని అన్నదాన కార్య క్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, బిల్డర్ రవీంద్రావు, ప్రజా జ్యోతి కుతుబుల్లాపూర్ ఇంచార్జ్ వాసాల బాలరాజు ముఖ్య అతిథులుగా హాజరైనారు, ఈ కార్యక్రమం కైలాసిస్ యూత్ అధ్యక్షుడు వాసాల సాయి తేజ నిర్వహించినాడు, కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ ఈ గణనాధుని నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం చేస్తూ అన్నదానం కార్యక్రమం చేయడం జరిగింది, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న ఇలాంటి అన్నదాన కార్యక్రమం ఆహ్వానిం చినందుకు సంతోషబడ్డారు, ఈ కార్యక్రమానికి చిన్న పెద్దలకు, అతిథులకు ధన్యవాదాలు తెలిపారు, వాసాల సాయి తేజ మాట్లాడుతూ ఈ కార్యక్రమము ఏ ఒక్కరి వల్ల సాధ్యం కాదు మాకు అందరూ సహకరించిన పెద్దలకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు ఆ దేవుని ఆశీస్సులు లేనిదే ఇది సాధ్యం కాదు అన్నారు, ఈ కార్యక్రమంలో రమేష్ ,శివ, సాయిరాజ్, ఆనంద్, రవీందర్, శ్రీశైలం, కాలనీ పెద్దలు, యువత మరియు జర్నలిస్టులు పాల్గొని విజయవంతంగా చేసినందుకు కమిటీ వారు ధన్యవాదాలు తెలిపారు.

# బాలుడిని తల్లితండ్రులకు అప్పగించిన పోలీసులు

**లక్షెట్టిపేట్ సెప్టెంబర్ 18 మన సాక్షి**



లక్షెట్టిపేట పట్టణంలోని ఐబీ వద్ద ఉదయం అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించిన బాబు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం బాబు తల్లితండ్రులు చందారం గ్రామం ఆంద్రాకాలనికి చెందిన వేముల నవీణ్ కుమార్ దంపతుల కుమారుడు. ఉదయం పాఠశాలలో దింపి వెళ్లిపోగా అక్కడినుండి నడుచుకుంటూ ఐబీ ప్రాంతానికి వచ్చాడు.శోషల్ మీడియాలో చూసి సమాచారం అందుకున్న బాలుడి తల్లితండ్రులు పోలీస్ స్టేషన్ కు రాగా బాబుని క్షేమంగా తల్లితండ్రులకు అప్పగించడం జరిగిందని లక్షెట్టిపేట్ ఎస్సై సతీష్ తెలిపారు.

# విద్యార్థుల విద్య సామర్థ్యాలు పెంచే విధంగా కృషి చేయాలి.

**జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్.**

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 18 మనసాక్షి :-**



జిల్లాలో విద్యార్థుల యొక్క సామర్థ్యం పెంచే విధంగా కృషి చేయాలని బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సెక్టోరల్ అధికారులు మరియు మండలం నోడల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల నోడల అధికారి యొక్క విధివిధానాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లతో మమేకమై మండలంలోని ప్రతి వారము కచ్చితంగా రెండు పాఠశాలలను సందర్శించి తరగతి వారీగా పూర్తిస్థాయిలో విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు.రాబోయే రోజుల్లో ఎస్ఏ 1 పరీక్షలకు సిద్ధం చేసే విధంగా కృషి చేయాలని, కాంప్లెక్స్ సమావేశాలను గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా పకడ్బందీగా

నిర్వహించాలని ఆదేశించారు. ఏ పాఠశాలలో నైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మండల నోడల్ అధికారులు మరియు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పాఠశాలను సందర్శించిన తర్వాత కచ్చితంగా తెలంగాణ ఎడ్యుకేషన్ యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు శ్రీనివాస్, ను రాజేంద్రకుమార్, ఇన్చార్జ్ ఏ ఎం ఓ రామచంద్ర చారి, జిల్లా మండల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి సేవలను వినియోగించుకోండి



**రామగిరి సెప్టెంబర్ 18 (మన సాక్షి):**

అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్ వాడి సేవలను వినియోగించుకోవాలని మంథని ఐసీడిఎస్ సీడీపీఓ పుష్పలత అన్నారు. రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో బుధవారం పోషణ్ మహా కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఎస్.ఎఫ్.పీ ప్రోగ్రాంలో భాగంగా అంగన్వాడి ల్-1,2,3 సెంటర్లలో లోప పోషణ పిల్లలను గుర్తించడం జరిగింది. అదేవిధంగా అన్నప్రసన్నం, అక్షరాభ్యాసం, శ్రీమంతాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి వైద్యధికారి ప్రదీప్ కుమార్, ఐసీడిఎస్ సూపరవైజర్ కొప్పుల.అనిత, జల్లారం డాక్టర్. సల్మా బేగం,ఎంపీహెచ్ఈఓ ఏ.సీతారామయ్య, ఎం.ఎల్.హెచ్.పి రూప, ఏ.ఎన్.ఎం స్వరూప,అంగన్ వాడి టీచర్స్ జి. పద్మ, బి.విజయ,ఈ.చంద్రకళ,అనూష,వసంత, ఆశ వర్కర్లు లక్ష్మీ, రాజేశ్వరి పాల్గొన్నారు.

# చెరువులకు జలకళ, ముదిరాజులలో పెరిగిన ఆత్మస్థైర్యం

**అర్వపల్లి,సెప్టెంబర్ 18,మన సాక్షి:**



మండల వ్యాప్తంగా గత 15 రోజుల క్రితం కురిసిన వర్షాలకు మండల పరిధిలోని అన్ని చెరువులు కుంటలు నిండిపోవడంతో మత్స్యకారులు ముఖ్యంగా ముదిరాజులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.బుధవారం మండల పరిధిలోని పర్శయ్య పల్లి లో ముదిరాజ్ సొసైటీ ఆధ్వర్యంలో 5 లక్షల రూపాయలు విలువగల చాపలను చెరువులలో వదిలిపెట్టినట్లు సంఘం అధ్యక్షుడు అంకిరెడ్డి లింగయ్య ముదిరాజ్ తెలిపారు. గత సంవత్సరం చెరువులు కుంటలు పూర్తిగా నిండకపోవడంతో ముదిరాజ్ కులస్తులకు జీవన భృతి కలిసి రాలేదని అన్నారు. ఈ సంవత్సరం అన్ని చెరువులలో కూడా వర్షాలతో నీరు సమృద్ధిగా వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం పంపించే చేప పిల్లలను కూడా చెరువులలో వదిలిపెడతామని

అన్నారు. ప్రభుత్వం చేప పిల్లలన్నీ కాకుండా సొసైటీలకు నగదు రూపేనా బదిలీ చేస్తే నాణ్యమైన చాప

పిల్లలను సొసైటీలు తెచ్చుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం దగ్గర కాంట్రాక్టు తీసుకున్న కొద్ది మంది గుతేదారులు, సొసైటీలకు నాణ్యమైన చాప పిల్లలను ఇవ్వకుండా నాసిరా కమైన పిల్లలను పంపిణీ చేయడంతో చాలా సొసైటీలు నష్టపోయినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, అంకిరెడ్డి పెద్ద లింగయ్య, సుదర్శన్, అరిగే వీరస్వామి, శ్రీను, లింగయ్య, అంజి, భద్రయ్య, పాల్గొన్నారు

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కు పుష్ప గుచ్చం అందజేసిన.

**. కలెక్టర్ రాహుల్ రాజ్**

**కొల్చారం, సెప్టెంబర్ 18, మన సాక్షి**



మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి ఆశ్రమానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సందర్శించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. స్వామి చాతుర్మసా దీక్ష సందర్బంగా ఆశ్రమంలో పౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రత్యేక పూజల్లో పాల్గొనడానికి స్పీకర్ విచ్చేయగా అర్చకులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖల్లో ఖాలన్నింటినీ భర్తీ చేయాలి

**- బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 18, మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్నిటిని భర్తీ చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. బుధవారం ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 23 జిల్లాలు ఏర్పడ్డాయని, వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 36, రెవెన్యూ డివిజన్ ఆఫీసులో 76 ,మున్సిపాలిటీలు ఏడు, మున్సిపల్ కార్పొరేషన్ లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయని తక్షణమే పోస్టులు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖలో గత పది సంవత్సరాలుగా పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల ఖాళీలు పెరిగిపోయాయని వెంటనే అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని గ్రూపు 1,2, 3, 4 పోస్టులు పెంచాలని టీచర్ పోస్టులు 25 వేల కు పెంచాలని రిక్రూట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో లెక్కించి భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా నాయకులు చిలక రాజు శ్రీను, దోమకొండ భాస్కర్, వెంకట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తాహసిల్దార్ గా రమాకాంత్ శర్మ బాధ్యతలు

**చింతపల్లి,సెప్టెంబర్ 18,మన సాక్షి:**



చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి నూతనంగా టీం. డిటీ.సి.ఎస్. లో యాదాద్రి భువనగిరిలో విధులు విమర్శించి నేడు చింతపల్లి మండలానికి తాసిల్దారుగా కె. రామా కాంత విచ్చేసి గురువారం చింతపల్లి తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు.. గతంలో ఇక్కడ పనిచేసిన విజయ్ కుమార్ హైదరాబాదులో జరుగుతున్న హైడ్రా కు. ప్రత్యేక అధికారిగా వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా చింతపల్లి మండల కేంద్రానికి విచ్చేసిన నూతన తాసిల్దార్ కే రమాకాంత్ కు తాసిల్దార్ కు కార్యాలయ సిబ్బంది. పాత్రికేయ మిత్రులు. వివిధ పార్టీల ముఖ్య నాయకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు. వివిధ పార్టీల నాయకులు. వివిధ సంఘాల నాయకులు. చింతపల్లి ప్రెస్ కమిటీ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు వనమాల వెంకటేష్, పాతికేయ మిత్రులు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు హాజరై వారికి ఘనంగా అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# రెండు రోజుల్లో నీటి విడుదలకు ఏర్పాట్లు

**- రైతులకు కాంగ్రెస్ నాయకులు భరోసా**

**నడిగూడెం,సెప్టెంబర్ 18,మన సాక్షి :**



సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం గ్రామంలో గత పద్దెనిమిది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరద కారణంగా కాగిత రామచంద్రపురం లో ఎన్ఎస్పి కాల్వకుపడినగండి మరమ్మత్తుల పనులను పరిశీలించేందుకు తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మి నారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు,కోదాడ మాజీ ఎంపీపీ వంగవీటి రామారావు , కోదాడ నియోజక వర్గ, నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గండి పడిన ప్రాంతాన్ని జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడాతు ప్రతిపక్ష నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ప్రజలు, రైతులు వారి మాటలు నమ్మొద్దని తెలిపారు.గండి పడిన ప్రాంతంలో ఇబ్బందులు తలెత్తకుండా మరమ్మత్తులను పటిష్టంగా దృఢంగా ఉండే విధంగా భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఇ ఇ,ఏఈ, జేఈ లు పనిని దగ్గరుండి చేపడుతున్నారని, అన్నారు. మరో రెండు మూడ్రోజుల్లో నీటు ్ర వదిలే విధంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూత్కూరి వెంకట్ రెడ్డి, పార్టీ మహిళా అధ్యక్షురాలు నలినిరెడ్డి,మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి,మాజీ జెడ్పిటిసి బాణాల కవితనాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, నాయకులు రావెల్ల కృష్ణ,ఆవుదొడ్డి ధనమూర్తి, నాగిరెడ్డి లింగారెడ్డి,దేవబత్తిని రమేష్,పాలడుగు ప్రసాద్, వేపూరి సుదీర్, మొక్కా బుక్షపతి,శెట్టి సతీష్,దున్నా శ్రీనివాస్, నలమాద వీరబాబు,పాతకోట్ల నాగేశ్వర రావు,నూకపంగు వెంకటేశ్వర్లు,దున్నా శ్రీకాంత్, మేరిగ శ్రీరామ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# రెవెన్యూ సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ



**రామసముద్రం, సెప్టెంబర్ 18, మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారంరెవెన్యూ సమస్యల పరిష్కార వేదిక తాహశీల్దార్ నిర్మలాదేవి ఆధ్వర్యంలో నిర్వహించి పలు రెవెన్యూ సమస్యలు ఇరు వర్గాల ఆధ్వర్యంలో పరిష్కరించడం జరిగింది.ఈ సందర్బంగా తహశీల్దార్ నిర్మలాదేవి మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు వున్నవారు ఎటువంటి గొడవలకు తావులేకుండా సరైన ఆధారాలతో వచ్చిన యెడల రెవెన్యూ సమస్యలు పరిష్కరించి వారికి న్యాయం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం ప్రతి బుధవారం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నిర్మలాదేవి, ఈవోఆర్డి సుధాకర్ రెడ్డి, ఆర్ఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ చంద్ర రాజు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, సమస్యకు సంబంధించిన ఇరువర్గాలవారు పాల్గొన్నారు.

# ఘనంగా లంబోదరుని శోభా యాత్ర, నిమజ్జనం



**సూర్యాపేట,సెప్టెంబర్ 18,మన సాక్షి:**

జిల్లా కేంద్రంలోని వరసిద్ధి వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బాలాజీ నగర్ ఆర్టిసీ కాలనీలో 3వ వార్షికోత్సవం సందర్భంగా గణ నాధుని లంబోదరుని శోభా యాత్ర బుధవారం ఘనంగా జరిగింది. ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లడ్డూ వేలంపాట లో జిల్లా కేంద్రం అక్షర స్కూల్ సమీపంలోని బాలాజీ నగర్ ఆర్టిసీ కాలనీకి చెందిన మామిండ్ల పల్లి మాధవి ఉపేందర్ 46, వేలకు లడ్డూ, లడ్డూ లక్కీ డ్రాలో కళ్లెం అన్విత దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వరసిద్ధి వినాయక ఉత్సవ సమితి కమిటీ సభ్యులు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండి శుభాలు కలగాలని నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన్నట్లు తెలిపారు. నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గులు, స్కూల్ గేమ్, చైర్, చెస్,పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.కార్యక్రమంలో విగ్రహం దాత పావురాల నరసింహ పద్మ, భూతరాజు రాజేష్, రమేష్,మామిండ్ల పల్లి శివకుమార్, పావురాల ఉదయ్ కుమార్,కంచు కొమ్ముల రామ నర్సయ్య,మధు సూధన్ తదితరులు పాల్గొన్నారు.

# లక్కీడ్రా లో గణపతి లడ్డు

**రామగిరి సెప్టెంబర్ 18 (మన సాక్షి):**




రామగిరి మండలం ఆదివారం పేటలోని శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయంలో నిర్వహించిన లడ్డు కి సంబంధించిన లక్కీ డ్రాలో ఆదివారం పేటకు చెందిన సింగరేణి లో పనిచేస్తున్నటువంటి సివిల్ సూపర్వైజర్ ఆరేల్లి రంజిత్ సుదిక్షలు గెలుచుకోవడం జరిగింది. లడ్డుని లక్కీ డ్రా ద్వారా గెలుచుకోవడం తమకు చాలా సంతోషం ఇచ్చిందని వారు ఆనందం వ్యక్తం చేసారు. అనంతరం ఆలయ కమిటీ వారు వారిని శాలువాతో సన్మానించడం జరిగింది. ఆ దేవుని ఆశీస్సులు వారి కుటుంబాలపై ఉండాలని వారు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తప్పి పోయిన విద్యార్థుల ఆచూకీలభ్యం..!



దేవరకొండ, సెప్టెంబర్ 19, మనసాక్షి :

నల్గొండ జిల్లా దేవరకొండ మైనార్టీ పాఠశాల ముగ్గురు విద్యార్థుల ఆచూకీ లభ్యం అయ్యింది. మంగళవారం ఉదయం సుమారు 8:00 కు పాఠశాలలో మిస్సింగ్ అయినారు . పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవరకొండ డి.ఎస్.పి గిరిబాబు స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి రంగంలో దింపారు. పోలీసులు ట్రేస్ చేసి ఆచూకీ లభ్యం చేసుకున్నారు. గురువారం అర్ధరాత్రి 12 :30 మిస్సింగ్ ఆచూకీ లభ్యం జరిగింది. మాల్ నుండి హైదరాబాద్ దారిలో మాల్ లో దొరికినట్లు తెలిసింది. విద్యార్థులకు దేవరకొండ పోలీస్ స్టేషన్ కు తీసుకోరావడం జరిగింది. మిస్సింగ్ విద్యార్థుల కోసం దేవరకొండ సీఐ నరసింహులు , కొండమల్లేపల్లి సిఐ ధనంజయ,

దేవరకొండ ఎస్సై అజ్మీర రమేష్, నల్గొండ జిల్లా స్పెషల్ టీం బృందం విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇవ్వడంతో ట్రేస్ చేసి సురక్షితంగా తీసుకురావడం జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, రాష్ట్ర ప్రజలు అందరూ, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా, పోలీస్ అధికారులకు అభినందనలు తెలుపుతున్నారు.

# మహిళా భద్రతలో షీ టీమ్స్ పని చేస్తున్నాయి..!

## వేధింపుల పై పిర్యాదు చేయాలి

## ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేట,సెప్టెంబర్ 18,మన సాక్షి:




మహిళాలు,విద్యార్థినుల రక్షణలో జిల్లాలో షీ టీమ్స్ పోలీస్ సిబ్బంది పని చేస్తున్నారని, వేదింపులకు గురవుతున్న మహిళలు, విద్యార్థినిలు నిర్భయంగా పిర్యాదు చేయాలని, జిల్లా ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ ఒక ప్రకటనలో కోరారు.అవసరాన్ని బట్టి పిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచ బడతాయిని తెలిపారు.రద్దీ ప్రాంతాలు, కళాశాలలు, బస్టాండ్ ప్రాంతాల్లో షీ టీమ్స్ సంచరిస్తూ వేదింపులకు పాల్పడుతున్న ఆకతాయిలను గుర్తించి స్పాట్ లో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.. కుటుంబ తగదాల్లో బార్య భర్తలకు కౌన్సిలింగ్ ఇస్తున్నారు, మహిళల,విద్యార్థినుల పట్ల ఆకతాయి పనులకు పాల్పడుతున్న యువతను గుర్తించి వారి తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని అన్నారు. కోదాడ సబ్ డివిజన్ పరిధిలో గత నెలలో షీ టీమ్స్ కార్యాలయం ప్రారంభించి మహిళ, విద్యార్థినుల రక్షణలో పటిష్టంగా పని చేస్తున్నారని చెప్పారు.కోదాడ డివిజన్ పరిధిలో హాట్ స్పాట్ ప్రదేశాలు గుర్తించి రక్షణ చర్యలు చేపట్టామన్నారు.. డివిజన్ పరిధిలో గత 15 రోజులుగా 23 కౌన్సిలింగ్ లు, 15 అవగాహన కార్యక్రమాలు, 25 కేసులు నమోదు చేయడం జరిగినది అన్నారు. జిల్లా వ్యాప్తంగా గత నెల రోజులుగా జిల్లాలో షీ టీమ్స్ అధ్వర్యంలో 42 మందికి కౌన్సిలింగ్ లు, 28 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు, 13 పిర్యాదులు స్వికరించామని, ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునీ 45 కేసులు నమోదు చేయడం జరిగినది అన్నారు. వేధింపులపై హెల్ప్ లైన్ నంబర్ 8712686056 ద్వారా పిర్యాదు చేయవచ్చు అన్నారు. ఎవరైనా మహిళలను, విద్యార్థినిలను వేదిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. యువత క్రమశిక్షణతో ఉండాలి, ఎదుటి వారిని గౌరవించాలని, విద్యార్థులను ఇబ్బందులు పెట్టవద్దు అన్నారు. కష్టపడి చదువుకునీ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు.

# ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవం

నల్లగొండ ,సెప్టెంబర్ 18, మన సాక్షి:




వెదురు వెయ్యి రకాలుగా ఉపయోగ పడుతుందని ప్రజలు ప్లాస్టిక్ ను నిషేధించి వెదురు వస్తువులను వాడి పర్యావరణాన్ని పరిరక్షించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్రహరి రామరాజు కోరారు. ప్రపంచ వెదురు దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక గడియారం సెంటర్లో నల్లగొండ జిల్లా మేదరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక సభ లో ఆయన మాట్లాడారు. వెదురు కార్బన్డయాక్సైడ్ ను స్వీకరించి ఆక్సిజన్ వదలడం వలన మనిషి జీవన ప్రమాణాలు పెరుగుతాయని వెదురు వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం వెదురు కార్మికులకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అందజేయాలన్నారు. జిల్లా కేంద్రంలో వెదురును దిగుమతి చేసుకోవడానికి తగినంత స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా మేధరి సంఘం అధ్యక్షుడు నోముల రవి మాట్లాడుతూ త్రిపుర , చత్తీస్గడ్ , కేరళ, వంటి రాష్ట్రాలలో ప్లాస్టిక్ బదులు వెదురు వాడుతున్నారని , వెదురు వలన ప్రాణహానిలేదని ప్లాస్టిక్ వలన పర్యావరణానికి ముప్పు ఏర్పడి రాబోయే రోజుల్లో ఓజోన్ కొరకు రంద్రాలు పడి మానవ మనుగడ కష్టమవుతుందన్నారు. నాణ్యమైన వెదురును హరితహారం పథకం కింద కనీసం 25 శాతం మొక్కలను పెంచాలన్నారు .వెదురు కార్మికులకు ఉచితంగా సరఫరాచేయాలని ప్రతి మండల పరిధిలో కనీసం 100 ఎకరాల ప్రభుత్వ భూమిలో అటవీ భూములలో వేదురు ని పెంచి మేధర్లకు అప్పగించాలని వెదురు కు పోటీ వస్తున్న అన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించి వాటి స్థానంలో వెదురు వస్తువులను వాడడానికి ప్రభుత్వం కృషి చేయాలి అన్నారు.ఈశాన్య రాష్ట్రాలలో వెదురు ప్లైవుడ్ .ఫర్నిచర్ .వంటి వాటిని పరిశ్రమలకు విరివిగా వాడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నోముల గణేష్ , జొర్రీగల గల రామకృష్ణ నోముల వెంకటేశ్వర్లు,ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు సురేష్ , రమాదేవి,నల్ల సోమ మల్లయ్య. హరికుమార్,పిల్లి శ్రీనివాస్ బూర హరికుమార్,సుజాత పాల్గొన్నారు

# సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం

సూర్యాపేట,సెప్టెంబర్ 18,మన సాక్షి:




ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నేబోయన సుధాకర్ అన్నారు. బుధవారం శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన కొనపాకుల విజయ, సైదుల ఉమారాణి లకు సి.ఎం ఆర్ ఎఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరిగింది.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకొని ఆరోగ్య వంతులను చేసి ఆర్థికంగా ఆదుకునేందుకే ఈ సిఎంఆర్ఎఫ్ పథకం పెట్టరని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కందాల సమరంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి కొమురయ్య మండల యూత్ అధ్యక్షులు పాకాల సతీష్ వల్లలా గ్రామ మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్,ఉట్కూరు గ్రామ శాఖ అధ్యక్షుడు కూర లింగయ్య యాదవ్ మాదారం గ్రామ శాఖ అధ్యక్షుడు తోటకూరి పారశురామ్ మండల కాంగ్రెస్ నాయకులు భాషబోయిన అంజి,గద్దల ముత్తయ్య, లింగమూర్తి తదితరులు పాల్గొన్నరు.

# సూర్యాపేట జిల్లాకు గోదావరి జలాలు

## - రైతుల అభివృద్ధి సంతోషమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం



అర్వపల్లి,సెప్టెంబర్ 18,మన సాక్షి:

తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వ్యవసాయం దండగ అన్న మాటలు నుండి, వ్యవసాయం పండుగ అనే రోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వచ్చిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ అన్నారు.బుధవారం కొడకండ్ల మండలం బయన్న వాగు దగ్గర శ్రీరాంసాగర్ రెండవ దశ నీటిని సూర్యాపేట జిల్లా కు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రూపాయలు రుణాన్ని మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఈ సీజన్ నుండే ఇస్తామని అన్నారు. శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువ ద్వారా తుంగతుర్తి నియోజకవర్గం సూర్యాపేట నియోజకవర్గం, తోపాటు కోదాడ నియోజకవర్గం లోని కొన్ని మండలాలకు ఈ నీళ్లు వస్తాయని తెలిపారు. దాదాపు రెండు లక్షల 50 ఎకరాలు సాగులోకి వస్తుందని అన్నారు. నిరంతరం సరఫరా చేస్తారా లేక వారబంది , ద్వారా సరఫరా చేస్తారని అధికారులు ఇంకా నిర్ణయించలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల నుండి మండల పార్టీ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్లు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు జడ్పీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



# ఆంక్షలు లేకుండా రైతు రుణ మాఫీ చేయాలి.

–కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

జగిత్యాల,సెప్టెంబర్18,మన సాక్షి)

ఏలాంటి ఆంక్షలు లేకుండా రైతు రుణ మాఫీ చేయాలని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ మూడు విడతలుగా చేసినప్పటికీ రైతులకు ఇంకా రుణమాఫీ కాక రాష్ట్ర జిల్లాల వ్యాప్తంగా ఆందోళన చేస్తున్నారని రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, కుటుంబ ధ్రువీకరణ పత్రం అంటూ సభ్యులకు సాకు చూపెడుతూ చాలామంది రైతులకు రుణమాఫీ చేయకుండా రైతులతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు.దీంతో రుణమాఫీ అవుతుందో కాదో అని రైతులు తీవ్రమైన మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఇటీవలే ఒక రైతు ప్రభుత్వం కార్యాలయ ప్రాంగణంలో ఆత్మహత్య చేసుకుని మరణించడం చాలా బాధాకరం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ దావవసంత సురేష్ , కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవి శంకర్ , డిసిఎంస్ ఛైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి ,బిఆర్ఎస్ నాయకులు అయ్యోరి రాజేష్,సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాటిపెల్లి, అదిరెడ్డి, తోట శ్రీనివాస్, డబ్బా రాజేందర్, ముద్దం శరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# అంగ రంగ వైభవంగా గణపతి నిమజ్జనాలు

శేరిలింగంపల్లి (సెప్టెంబర్ 18)మన సాక్షి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చందానగర్ మున్సిపల్ శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం పరిధిలో మియాపూర్ పటేల్ చేరువు, చందానగర్ గంగారం చేరువు,మాదాపూర్ దుర్గం చెరువు,రాయదుర్గం మల్కంచేరువులలో నవరాత్రులు పుజల అందుకున్న వినాయక విగ్రహాలు నిమజ్జనాలు అంగ రంగ వైభవంగా కోనసాగుతున్నాయి..ఈ గచ్చిబౌలి డివిజన్ గుల్ మొహర్ యుత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎర్పాటు వినాయక లడ్డు వేలం పాటలో 1 లక్ష 77 వేల రూపాయలకు లడ్డూను రామేశ్వరరం రెడ్డి తన మనవరాలు శ్రీ హర్షిని రెడ్డి దక్కించుకున్నారు..అనంతరం కోలటాం డబ్బు వాయిద్యాలతో గణనాథుడిని నిమజ్జనం చేశారు..

# బిసి హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ

కంగ్టి, సెప్టెంబర్ 18, మన సాక్షి :-



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహం ను జిల్లా బీసీ హాస్టల్ డెలాప్ మెంట్ అధికారి జగదీష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు మెనూ ప్రకారం భోజన వివరాలను అలాగే అందిస్తున్న నోట్ బుక్ లు తరగతుల వారిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కుల ప్రాంతంలో ఉన్నటువంటి బీసీ హాస్టల్లో ప్రత్యేక్షత శ్రద్ధతో విద్యార్థులకు విద్యను అభ్యసించాలని కోరారు. అలాగే విద్యార్థులు ప్రతి ఒక్కరు మంచిగా చదువుకొని మన హాస్టల్ అలాగే మండల్ పేరును జిల్లా స్థాయిలో ఉంచుకోవాలని తెలిపారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, వసతి గృహంలో చెత్త చెదారం, ఉండకుండా దోమల వలన రోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఉపాధ్యాయులకు సూచించారు.

# 28న గ్రామపంచాయతీ ఓటర్ల తుది జాబితా.

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 18 మనసాక్షి :-



ఓటర్ జాబితా ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా తయారు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాను ఎలాంటి తప్పులు లేకుండా తయారు చేస్తున్నట్లు తెలిపారు. భార్యాభర్తలు ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈనెల13న డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టరోల్ రోల్స్ గ్రామ పంచాయతీ లలో నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. 19న అన్ని రాజకీయ పార్టీలతో మండల్ లెవెల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 26న డిస్పోజల్ అఫ్ ఆబ్జెక్షన్స్, 28న ఫైనల్ పబ్లికేషన్ అఫ్ ఫోటో ఎలక్టరల్ రోల్స్ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని గ్రామ పంచాయతీలు ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయాలలో ఓటర్ జాబితాను అందజేశామని వాటి పరిశీలన అనంతరం చివరిగా జాబితా సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆర్. డి. ఓ. మధు మోహన్, డి. ఆర్. డి. ఎ. మొఘలాప్ప, డి. పి. ఓ. కృష్ణ, డి. యల్. పి. ఓ. సుదర్శన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నుండి ఎండి సలీం, ఎంఐఎం నుండిఎండి తాహీర్, బి. జె. పి. టౌన్ ప్రెసిడెంట్ బి. వెంకటయ్య,సిపిఐ బాలరాము, టిఆర్ఎస్ అలీ షైక్,సిపిఎంఎల్ కే నారాయణ, సిపిఎం గోపాల్, టిడిపి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.